



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 12 సంచిక : 147 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | ఆదివారం 1 ఫిబ్రవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :147 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | SUN 1 FEBRUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




### విశాఖలో చంద్రబాబు కుటుంబం

## రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది

- అధికార దుర్వినియోగంతో ఎంపీ భరత్‌కు రుషికొండ భూములు కట్టబెట్టారన్న జగన్
- జీవీఎంసీలో వైసీపీ కార్పొరేటర్లపై దాడులు చేసి తీర్మానం నెగ్గించుకున్నారని ఆరోపణ
- చంద్రబాబు, లోకేష్ పాలనను రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారని విమర్శ
- బీసీ మహిళా మేయర్‌ను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం

మిగతా2లో




# అంబటి ఇంటి వద్ద హై టెన్షన్..

## అద్దాలు, కారు ధ్వంసం.. టీడీపీ శ్రేణుల దాడి

- అంబటి ఇంటిని ముట్టడించిన టీడీపీ శ్రేణులు... చేతులు జోడించి క్షమాపణ చెప్పాలన్న ఎమ్మెల్యే గల్లా మాధవి
- ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యల కలకలం
- అంబటి రాంబాబు నివాసాన్ని ముట్టడించిన టీడీపీ శ్రేణులు
- చేతులు జోడించి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే గల్లా మాధవి డిమాండ్
- అంబటి ఇంటిపై రాళ్లు, కోడిగుడ్ల దాడి.. కారు ధ్వంసం
- ఆయన్ను అరెస్ట్ చేయాలంటూ మహిళా కార్యకర్తల ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్ర అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేశారంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. అంబటి బహిరంగంగా, రెండు చేతులు జోడించి క్షమాపణ చెప్పాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి డిమాండ్ చేశారు. ఆమె నేతృత్వంలో వందలాది మంది టీడీపీ కార్యకర్తలు, మహిళలు గుంటూరు నవభారత్ నగర్‌లోని అంబటి నివాసాన్ని ముట్టడించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. గల్లా మాధవి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన టీడీపీ కార్యకర్తలు అంబటి నివాసం వద్దకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఆయనకు మిగతా2లో

### సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు తీవ్ర అసభ్య వ్యాఖ్యలు

- గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు
- లడ్డూ నెయ్యి కల్తీ ఫ్లెక్సీపై మొదలైన వివాదం
- గోరంట్లలో అంబటిని అడ్డుకున్న టీడీపీ శ్రేణులు
- అంబటి వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమన్న మంత్రి పార్థసారథి



## గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు

- వ్యోమగాముల భద్రత దృష్ట్యా మానవరహిత రాకెట్ల ప్రయోగం
- మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడి
- రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామన్న ఇస్రో ఛైర్మన్

తొలి మానవరహిత అంతరిక్ష ప్రయాణ మిషన్ 'గగన్‌యాన్'కు సిద్ధమవుతున్నామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన మిగతా2లో



## భారత్ పై ట్రంప్ 50 శాతం సుంకాలు...

### అమెరికా రిటైర్డ్ అధికారి కీలక వ్యాఖ్యలు

- సొంత ప్రయోజనాలకు రాజీపడి ఏ దేశం కూడా ఇతర దేశాలతో చర్చలు జరపబోదని వ్యాఖ్య
- 50 శాతం సుంకాలు విధించడం ట్రంప్ మూర్ఖత్వపు మనస్తత్వానికి నిదర్శనమని ఆగ్రహం

## ఇ-సైకిళ్లపై భారీ రాయితీ..

### గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర



- ఏపీలో ఇ-సైకిళ్లపై రూ.10 వేల రాయితీ ప్రకటించిన ప్రభుత్వం
- 24 గంటల్లో 5,555 సైకిళ్లు పంపిణీ చేసి గిన్నిస్ రికార్డు
- కుప్పంలో 3 కిలోమీటర్లు ఇ-సైకిల్ నడిపిన సీఎం చంద్రబాబు
- రూ.35 వేల సైకిల్‌ను రూ.25 వేలకే పొందే అవకాశం
- ఇ-మోటరాడ్ సంస్థతో ఒప్పందం.. కుప్పంలోనే అసెంబ్లింగ్

మిగతా2లో

## బలూచిస్తాన్‌లో రెచ్చిపోయిన వేర్పాటువాదులు

### 10 మంది సైనికులతో సహా 37 మంది ఉగ్రవాదులు మృతి..



పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్లో శనివారం వేర్పాటువాదులు ఒక్కసారిగా రెచ్చిపోయారు. పలు జిల్లాల్లో ప్లాన్ ప్రకారం జరిపిన ఈ దాడుల్లో 10 మంది పాకిస్థాన్ భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోగా, ఎదురుకాల్పుల్లో 37 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఏం జరిగిందంటే...బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) అనే నిషేధిత సంస్థ ఈ దాడులు జరిపింది. దీనిని 'ఆపరేషన్ హెరోఫ్' లో రెండో దశగా మిగతా2లో



## ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

- కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- బెగ్గిపల్లె గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ
- లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు విచారణ
- పథకాల అమలు తీరుపై స్వయంగా ఆరా తీసిన ముఖ్యమంత్రి
- ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందజేత

మిగతా2లో

## కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు... ఇవిగో ఆధారాలు

- టీటీడీ నెయ్యి కల్తీకి వైసీపీ ప్రభుత్వమే కారణమన్న పయ్యావుల
- 2022లోనే కల్తీపై సీఎఫ్‌టీఆర్ఐ నివేదిక ఇచ్చినా తొక్కిపెట్టారని ఆరోపణ
- నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్డీడీబీ రిపోర్ట్ నిర్ధారించిందని వెల్లడి
- దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన విషయాలు వెల్లడించారు. ఈ కల్తీ వ్యవహారానికి పునాది వేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని, ఇందుకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ఆయన తెలిపారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. మిగతా2లో







## సాహితీ వటవృక్షం జువ్వాడి గౌతమరావు

ఆయన ఒక సాహితీ వటవృక్షం. స్వయంగా కవి మాత్రమే కాకుండా, ఎందరో సాహితీ వేత్తలకు ఆశ్రయ దాత. దివంగత ప్రధాని పీ.వి. నరసింహా రావు, కాళోజీ నారాయణరావు, కోవెల సుప్రసన్న, సంపత్ కుమార ఆచార్య, సామల సదాశివ లాంటి సాహితీ దురంధరులతో సాన్నిహిత్యం కలిగి ఉన్నవారు. ప్రధానంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు గల అనుబంధం, విశ్వనాథను కరీంనగర్ రప్పించి, అక్కడి డిగ్రీ కళాశాల ప్రాచార్యునిగా విధులు నిర్వహించేలా చేసింది. తద్వారా ఉత్తర తెలంగాణకు చెందిన సాహితీవేత్తల సంగమానికి వేదికను ఏర్పరచి, సాహిత్య సుసంపన్నానికి కార్య క్షేత్రాన్ని సిద్ధం చేసింది. ఇలా కరీంనగర్‌లో సాహితీ సౌరభాలు గుబాలించ డానికి అహరహం శ్రమించిన సాహితీ ప్రియుడు జువ్వాడి గౌతమరావు. గౌతమ రావు సాహితీవేత్తనే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు. సోషలిస్టు భావాలను జీర్ణించుకున్న వ్యక్తి. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి. పార్టీ పక్షాన 1977లో పోటీ చేసి ఓటమి చెందాడు. జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929 - 2012) కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1 న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్‌లో విద్యాభ్యాసం సాగించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ ఎల్‌ఎల్‌బీ పట్టా పుచ్చుకున్నాడు. పీవీ నరసింహారావు, కోవెల సుప్రసన్నాచార్య, కోవెల సంపత్కుమారాచార్య వంటి సాహితీ మిత్రులతో ఆయనకు చాలా సాన్నిహిత్యం ఉన్నది. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర అసామాన్యం, అద్వితీయం. కరీంనగర్‌లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్ఠులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటు పడ్డాడు. వరంగల్‌లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్‌లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాది మంది సాహితీ కారులకు ఆశ్రయ మిచ్చాడు. ప్రగతి గామిగా ఉంటూనే విశ్వనాథ రామాయణ కల్పవృక్షానికి, విశ్వనాథకు భక్తుడిగా మారాడు. ప్రేమతో విశ్వనాథుని తన హృదయంలో దాచుకొన్నాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు జువ్వాడి అత్యంత ఆత్మీయుడు. విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని శ్రావ్యమైన కంఠంతో తమదైన శైలిలో అంతరార్థాలను విశదీకరిస్తూ రసికులకు వినిపించ గలిగి, అయన మూర్తి తత్వాన్ని ఆవిష్కరించాడు. తానే రచించాడా అన్నంతగా ప్రజల్లోకి రామాయణ కల్పవృక్షాన్ని తీసుకెళ్లాడు. జువ్వాడి ప్రోద్బలంతోనే విశ్వనాథ సత్య నారాయణ కరీంనగర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. విశ్వనాథ 'భక్తియోగ' అనే పద్యకావ్య సంపుటిని జువ్వాడి కోసం రాసి అంకితం ఇచ్చారు. 'కల్పవృక్షంలో కైకేయి', 'వేయి పడగలలో విశ్వనాథ జీవితం' వంటి జువ్వాడి సాహిత్య వ్యాసాలు సాహిత్యలోకంలో సంచలనాలు సృష్టించాయి. నవ్య సాహిత్యోద్యమ కాలంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ కొంతకాలం పాటు "జయంతి" అనే సాహిత్య పత్రిక నడిపాడు. తర్వాత దానికి జువ్వాడి సారథ్యం వహించాడు. వివిధ పత్రికల్లో జువ్వాడి రాసిన వ్యాసాలన్నింటినీ సంకలనం చేసి తెలుగు అకాడమి మాజీ డైరెక్టర్ వెలిచాల కొండలరావు 'సాహిత్య ధార' పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించాడు. జువ్వాడి సాహిత్య కృషికి గాని, సంపాదకత్వం వహించినప్పటి జయంతి పత్రికకు గాని రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. అయినా జయంతి సంపాదకుడిగా ఆయన సంపాదకత్వం పత్రికా రంగానికే వన్నె తెచ్చింది. నాడు ఇంటర్ చివరి సంవత్సరం చదువుతున్న సి.నారాయణరెడ్డి తొలి కవిత అచ్చయింది ఆ పత్రికలోనే. జీవితమంతా సాహితీ అధ్యయనం తోను, విశ్వనాథ కల్పవృక్ష గానంతోను గడిపాడు. ఇటీవలే విశ్వనాథ ప్రత్యేక సంచికను సాహిత్యపీఠం ఆయనకు అంకితం చేసింది.

## కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు... ఇవిగో ఆధారాలు

- మొదటి పేజి తరువాయి

2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే టీటీడీ నెయ్యి సరఫరా నిబంధనలను అనర్హులకు అనుకూలంగా మార్చారని పయ్యావుల ఆరోపించారు. గతంలో సరఫరాదారులకు ఉండాల్సిన రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి తగ్గించి కల్తీకి తలుపులు తెరిచారని విమర్శించారు. 2022లోనే నెయ్యి నాణ్యతపై అనుమానంతో మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ పంపగా, అందులో జంతు అవశేషాలున్నట్లు నివేదిక వచ్చిందని తెలిపారు. కానీ, నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఆ నివేదికను తొక్కిపెట్టి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయని మంత్రి తెలిపారు. ఈ వ్యవహారంలో సుమారు రూ.240 కోట్ల అవినీతి జరిగినట్లు ప్రాథమికంగా తేలిందన్నారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న ఈ కల్తీ కథలో కీలక వ్యక్తి అని, అతడు లీటరుకు రూ.25 చొప్పున లంచం డిమాండ్ చేసినట్లు సిట్ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. చిన్న అప్పన్న ఖాతాకు నేరుగా రూ.4 కోట్లు బదిలీ అయ్యాయని, దీని వెనుక ఉన్న పెద్ద తలలు ఎవరో తేలాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ప్రక్షాళన చేపట్టామని పయ్యావుల వివరించారు. నెయ్యి నమూనాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ)కు పంపగా, అందులో జంతువుల కొవ్వు కలిసినట్లు శాస్త్రీయంగా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. సిట్ చార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో కూడా ఈ విషయం స్పష్టంగా ఉందని చెప్పారు. ఇంత స్పష్టమైన నివేదికలు ఉండగా, వైసీపీ నేతలు తమకు క్లీన్‌చిట్ వచ్చిందంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

"దేవుడి విషయంలో తప్పు చేసి పశ్చాత్తాపం లేకుండా సంబరాలు చేసుకుంటున్నారు. మీకు జైళ్లు, బెయిళ్లు కొత్త కాదు, వాటిపై సంబరాలు చేసుకోండి కానీ, స్వామివారి విషయంలో అబద్ధాలు ఆడకండి" అని పయ్యావుల హితవు పలికారు. తిరుమల పవిత్రతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఈ వ్యవహారంలో దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నుంచి తిరిగి వచ్చాక, ఈ అంశంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

# అంబటి ఇంటి వద్ద హై టెన్షన్..

వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆగ్రహంతో ఉన్న కొందరు కార్యకర్తలు అంబటి ఇంటిపై రాళ్లు రువ్వగా, మరికొందరు ఇంటి బయటన ఉన్న కారును ధ్వంసం చేశారు. టీడీపీ కార్యకర్తల దాడుల్లో ఇంటి కిటికీ అద్దాలు, పూలకుండీలు పగిలిపోయాయి. టీడీపీ మహిళా కార్యకర్తలు చీపురు కట్టలతో నిరసన తెలుపుతూ, అంబటి నివాసంపై కోడిగుడ్లు విసిరారు.ః ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తిని ఇంతటి అసభ్యకరంగా దూషించడం హేయమైన చర్య. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ప్రజలందరి ముందు చేతులు జోడించి క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు.మహిళా కార్యకర్తలు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు మాకు దైవంతో సమానం. గతంలో ఆయన

కుటుంబసభ్యులను దూషించినప్పుడు సంయమనం పాటించాం. కానీ ఈసారి సహించేది లేదు. అంబటి రాంబాబును వెంటనే అరెస్ట్ చేయాలి, లేదంటే మాకు అప్పగించాలి" అంటూ వారు పోలీసులను డిమాండ్ చేశారు. ఈ ఆందోళనతో అంబటి నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## విశాఖలో చంద్రబాబు కుటుంబం రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబంపై వైసీపీ అధినేత జగన్ సంచలన ఆరోపణలు చేశారు. విశాఖపట్నంలో సుమారు రూ.5,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అధికార దుర్వినియోగంతో కబ్జా చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు హలో ఇండియాడ ఇది ఒక వేక్-అప్ కాల్" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చంద్రబాబు కుటుంబం సాగిస్తున్న భూ దోపిడీని దేశం గమనించాలని కోరారు.రుషికొండ సమీపంలో ఉన్న 54.79 ఎకరాల అత్యంత విలువైన భూమిని చంద్రబాబు తన కుటుంబ సభ్యుడైన విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు అక్రమంగా కట్టబెట్టారని జగన్ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేసిన ఈ భూములను ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ఉచితంగా బహుమానంగా ఇచ్చిందని ధ్వజమెత్తారు. నారా లోకేశ్ కు ఎలాంటి అధికార పరిధి లేకపోయినా, విద్యాశాఖ ద్వారా ఒక మెమో జారీ చేయించి తన తోడల్లుడికి భూములు కేటాయించేలా చక్రం తిప్పారని జగన్ మండిపడ్డారు. ఇది చంద్రబాబు కుటుంబ కుట్రలో భాగమేనని విమర్శించారు.

ఈ భూ కేటాయింపు తీర్మానాన్ని ఆమోదింపజేయడానికి చంద్రబాబు తీవ్ర ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడ్డారని జగన్ పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సభ్యులను భయపెట్టి ఏకపక్షంగా ఆమోదించుకున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ప్రయత్నించిన వైసీపీ కార్పొరేటర్లపై భౌతిక దాడులు చేసి, బలవంతంగా బయటకు పంపించారని, ఈ దాడుల్లో పలువురు గాయపడినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని తెలిపారు. ఈ భూ దోపిడీని అమలు చేయడం కోసమే బీసీ యాదవ వర్గానికి చెందిన వైసీపీ మహిళా మేయర్‌ను తొలగించారని, కార్పొరేటర్లను కోట్లతో కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని బుల్డోజ్ చేశారని ఆరోపించారు. చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ ప్రభుత్వ ఆస్తులు మాయమవుతాయని, వారి కుటుంబ ఆస్తులు మాత్రం పెరుగుతాయని, ఇది ఒక పరిపాటిగా మారిపోయిందని జగన్ విమర్శించారు. చంద్రబాబు, లోకేశ్ తమ పాలనను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు.

## సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు తీవ్ర అసభ్య వ్యాఖ్యలు

ముఖ్యమంత్రి చంద్రబాబుపై తీవ్ర అసభ్య పదజాలంతో దూషణలకు దిగిన మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు శనివారం జిల్లా ఎస్పీకి అధికారికంగా ఫిర్యాదు చేశారు. అంబటిపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా గోరంట్లలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ అయిందంటూ 'మహాపాపం' పేరుతో టీడీపీ నేతలు ఇటీవల ఒక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీని వెంటనే తొలగించాలని, లేదంటే తామే తొలగిస్తామని అంబటి రాంబాబు హెచ్చరించారు. చెప్పినట్టుగానే శనివారం ఉదయం గోరంట్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, ఆ తర్వాత ఫ్లెక్సీ వద్దకు వెళ్లేందుకు ఆయన సిద్ధమయ్యారు.ఈ విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు భారీగా ఫ్లెక్సీ వద్దకు చేరుకున్నాయి. ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉండటంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ఫ్లెక్సీ వద్దకు రావద్దని అంబటికి సూచించారు. అయితే, ఆలయం నుంచి తిరుగు ప్రయాణమైన అంబటిని టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఆయన కారు దిగేందుకు ప్రయత్నించగా పోలీసులు నివారించారు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి లోనైన అంబటి రాంబాబు.. ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి అత్యంత దారుణమైన భాషలో దూషించారు. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో పోలీసులు అంబటిని అక్కడి నుంచి పంపించివేశారు. ఈ ఘటన అనంతరం గుంటూరులోని ఆయన నివాసం వద్ద కూడా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అంబటి వ్యాఖ్యలను 'అత్యంత దుర్మార్గం' అని మంత్రి కొల్లు రవీంద్ర, పార్థసారథి వంటి వారు తీవ్రంగా ఖండించారు. ఒక మాజీ మంత్రి అయి ఉండి, ముఖ్యమంత్రిపై ఇంతటి అనుచిత భాషను ఉపయోగించడం ఏమిటని టీడీపీ నేతలు మండిపడుతున్నారు.

## భారత్ పై ట్రంప్ 50 శాతం సుంకాలు...

భారతదేశం తన సొంత ప్రయోజనాలను కాదని, అమెరికా చెప్పే ప్రతిదానికి తలాడించదని యూఎస్ రిటైర్డ్ ఆర్మీ కల్నల్, రక్షణ రంగ నిపుణుడు డగ్లస్ మాక్‌గ్రెగర్ అన్నారు. సొంత ప్రయోజనాలకు రాజీపడి ఏ దేశం కూడా ఇతర దేశాలతో చర్చలు జరపబోదని అన్నారు. రష్యాతో వ్యాపారం చేస్తోందన్న కారణంతో భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు 50 శాతం సుంకాలు విధించడం ట్రంప్ మూర్ఖ మనస్తత్వానికి నిదర్శనమని మండిపడ్డారు.కొంతకాలంగా అమెరికా, భారత్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలపై డగ్లస్ స్పందిస్తూ, అమెరికా ఎప్పుడూ కూడా ప్రపంచ దేశాలు తమకు అనుకూలంగా ఉండాలని కోరుకుంటుందని, లేదంటే వ్యతిరేకంగా ఉన్నాయని భావిస్తుందని అన్నారు. అమెరికా చెప్పే ప్రతి అంశంతో లేదా అమెరికా చేసే ప్రతి దానితో భారత్ ఎప్పుడూ ఏకీభవించాలని చూడవద్దని అన్నారు.దశాబ్దాలుగా భారత్, రష్యా మిత్ర దేశాలుగా కొనసాగుతున్నాయని, ఇప్పుడు వాటిని కలిసి వ్యాపారం చేయవద్దంటే అవి అమెరికాను వ్యతిరేకించే అవకాశం ఉందని అన్నారు. "మీరు రష్యాతో వ్యాపారం చేస్తే కనుక మేం మీకు వ్యతిరేకం" అనేది మూర్ఖత్వమని అన్నారు. మలేసియా వంటి దేశాలు అమెరికాతో వాణిజ్య ఒప్పందం కోసం తమ ముఖ్య విధానాల విషయంలో కూడా రాజీపడాల్సి వచ్చిందని అన్నారు. ప్రపంచ దేశాలపై బెదిరింపులకు పాల్పడుతూ ఇష్టారీతిన సుంకాలు విధిస్తే అది అమెరికాకే నష్టమని అన్నారు.

## ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణ స్వీకారం.. తొలి మహిళగా చరిత్ర

రాజ్యసభ ఎంపీ సునేత్రా పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రంలో ఆ పదవి వరించిన తొలి మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. ముంబైలోని లోక్‌భవన్‌లో, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సమక్షంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమెతో ప్రమాణం చేయించారు.

సునేత్రా పవార్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం లోక్ భవన్‌లో 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ నినాదాలు ప్రతిధ్వనించాయి. సునేత్రా పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. అజిత్ పవార్ దార్శనికతను సునేత్రా నెరవేరుస్తారని ఆయన ఆకాంక్షించారు. "మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన, ఈ బాధ్యతను చేపట్టిన మొదటి మహిళ సునేత్రా పవార్ జీకి శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆమె అవిశ్రాంతంగా పనిచేస్తారని మరియు దివంగత అజిత్‌దాదా పవార్ దార్శనికతను నెరవేరుస్తారని నేను విశ్వసిస్తున్నాను" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో చేసిన పోస్టులో పేర్కొన్నారు.

కాగా, ఇటీవల బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం చెందారు. దీనితో ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఆయన భార్య సునేత్రా పవార్‌ను ఎన్సీపీ వర్గాలు ఎన్నుకున్నాయి. దీంతో ఆమె ఈ రోజు ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

## ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ప్రజలతో మమేకమయ్యారు. శనివారం ఆయన బెగ్గిపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే స్వయంగా వెళ్లి, వారిని ఆప్యాయంగా పలకరించారు.గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వారి యోగక్షేమాలను విచారించి, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందించారు.

మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్నతాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, వెంకటరామప్పకు వృద్ధాప్య పింఛను అందజేసి వారికి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రే నేరుగా తమ ఇంటికి వచ్చి పింఛను అందించడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంలో భాగంగా సీఎం ఈ కార్యక్రమం చేపట్టారు.

## బలూచిస్తాన్‌లో రెచ్చిపోయిన వేర్పాటువాదులు

- మొదటి పేజి తరువాయి

చెప్పుకుంటున్నారు. ఉగ్రవాదులు ఒకే సమయంలో వేర్వేరు నగరాల్లో ఉన్న సైనిక శిబిరాలు, ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు చేశారు.

సోషల్ మీడియాలో వచ్చిన వీడియోల ప్రకారం.. ఉగ్రవాదులు జనావాసాల్లోకి చొరబడి వాహనాలకు నిప్పంటించారు. రైఫిళ్లు పట్టుకుని రోడ్ల మీద తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. క్వెట్టా, గ్వాదర్, నుష్కి వంటి నగరాల్లో కాల్పులు, పేలుళ్లు జరిపారు.

దింతో ప్రాంతీయ రాజధాని అయిన క్వెట్టాలో పరిస్థితి చాలా దారుణంగా మారింది. బాంబు పేలుళ్లు, కాల్పులు ఆగకపోవడంతో అధికారులు ఆసుపత్రుల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. సరియాబ్ రోడ్డులో ఓ పోలీసు వాహనంపై దాడి చేసి ఇద్దరు అధికారులను చంపడమే కాకుండా, వాహనాన్ని తగలబెట్టారు. సైన్యం, ఇంటెలిజెన్స్ ఆఫీసులపై ఆత్మాహుతి దాడులు చేశామని, కొన్ని చోట్ల సైనిక శిబిరాల్లోకి కూడా చొరబడ్డామని దీూూ ప్రకటించుకుంది. పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఈ ఘటనలను ధృవీకరించారు. ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోందని, ఇప్పటికే 37 మందిని మట్టుబెట్టామని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడేందుకు భద్రతా దళాలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది.

## ఇ-సైకిళ్లపై భారీ రాయితీ..

### గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర

ఏపీలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు పర్యావరణ హిత ఇ-సైకిళ్లను భారీ రాయితీపై అందిస్తోంది. ఈ క్రమంలో చిత్తూరు జిల్లా కుప్పంలో 24 గంటల వ్యవధిలో 5,555 ఇ-సైకిళ్లను పంపిణీ చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. పర్యావరణ హితమైన కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.రూ.10 వేల సబ్సిడీ.. రూ.25 వేలకే సైకిల్ ఇ-మోటరాడ్స్ అనే సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, రూ.35,000 విలువైన ఒక్కో ఇ-సైకిల్‌పై ప్రభుత్వం రూ.10,000 రాయితీ కల్పిస్తోంది. దీంతో ప్రజలు కేవలం రూ.25,000 చెల్లించి ఈ సైకిల్‌ను సొంతం చేసుకోవచ్చు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే ఈ సైకిల్ 40 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని అధికారులు తెలిపారు. విశేషమేమిటంటే ఈ సైకిళ్లను కుప్పంలోనే ఇ-మోటరాడ్ సంస్థ అసెంబుల్ చేస్తోంది.సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఈ సైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తూంసీలోని ప్రజావేదిక వద్దకు ఆయన దాదాపు 3 కిలోమీటర్ల దూరం ఇ-సైకిల్‌పై ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం గిన్నిస్ రికార్డు సాధించినందుకు గాను చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ధృవీకరణ పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, కుప్పం ఒక కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిందని అన్నారు. "ఎన్నికల్లో సైకిల్‌కు ఓటేశారు, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం" అని పేర్కొన్నారు. ఇ-సైకిళ్లకు పైసా ఖర్చు లేకుండా ఇంట్లోనే ఛార్జింగ్ చేసుకోవచ్చని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.

## గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు

- మొదటి పేజి తరువాయి

8 వేలకు పైగా ప్రయోగాలు సఫలమయ్యాయని తెలిపారు. వ్యోమగాముల భద్రత దృష్ట్యా మూడు మానవ రహిత రాకెట్‌లను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని వెల్లడించారు.రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామని, గగన్‌యాన్ మిషన్ విజయవంతం చేయడమే అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. రెండో మానవరహిత రాకెట్ ప్రయోగం ఈ ఏడాది చివరలో ఉంటుందని తెలిపారు. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ చేపట్టగా, ఈ ప్రాజెక్టు తుది దశకు చేరిందని అన్నారు.మానవ సహిత స్పేస్ మిషన్‌లో భాగంగా మార్చిలో వ్యోమమిత్ర రోబోను అంతరిక్షంలోకి పంపనున్నారు. కాగా, 2027లో చేపట్టనున్న గగన్‌యాన్ మిషన్ కోసం వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా ఎంపికైన విషయం తెలిసిందే.

## ఏప్రిల్ 30 నాటికి అయోధ్య రామాలయం అన్ని పనులు పూర్తి

- మొదటి పేజి తరువాయి

అవి పూర్తవుతాయని తెలిపారు. రూ.1,900 కోట్లకు గాను ఇప్పటి వరకు రూ.1,600 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ఏప్రిల్ 30 నాటికి పేపర్ వర్క్, బిల్లు చెల్లింపులు కూడా పూర్తవుతాయని అన్నారు. ఆ తర్వాత ఆలయం శ్రీరామ జన్మభూమి ఆలయ ట్రస్ట్ పరిధిలోకి వస్తుందని వెల్లడించారు.

# కోరుకొండ సచివాలయం ప్రారంభోత్సవం

## ఫిబ్రవరి2వ తేదీన

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 31:-** బలపం పంచాయతీ కోరుకొండ గ్రామం లో ఫిబ్రవరి2వ తేదీ సోమవారం సచివాలయం ప్రారంభోత్సవం జరుగును. ఈకార్యక్రమానికీ శాసనసభ్యులు శ్రీ మత్సరాస విశ్వేశ్వర రాజు విచ్చేయుచున్నారు. ఈకార్యక్రమం ఉదయం 11గంటలకు జరుగుతుంది. కావున సదరు కార్యక్రమనికీ ఎంపిటిసి లు సర్పంచ్ లు వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గోవాలనీ స్థానిక సర్పంచ్ కొర్రా రమేష్ నాయుడు, ఎంపిపి కుమారి కోరాబు అనూష దేవి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య వైఎస్సార్ సీపీ నాయకులు బాబురావు, సచివాలయం కన్వినర్ కొర్రా సత్యనారాయణ, బిసి సెల్ నాయకులు పిండి రమణ, యువ నాయకుడు చంటి బాబు ఒక ప్రకటనలో కోరారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# ఘనంగా ప్రారంభమైన అరకు మారథాన్ చాంపియన్స్








- క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి.
- అరకు ఫెస్ట్ కు మరింత వన్నె తెచ్చిన అరకు మారథాన్
- జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్

**అనంత గిరి అరకులోయ పెన్ పవర్, జనవరి 31**. క్రీడల్లో రాణించడం వల్ల అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు, ఖ్యాతి లభిస్తుందని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ. ఎస్ దినేష్ కుమార్ అన్నారు. అరకు ఫెస్ట్ సందర్భంగా రవ్వలగూడ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుండి అంజోడ, అరుకు పైనరీ వరకు 5 కిలోమీటర్ల మేర నిర్వహించిన అరకు మారథాన్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా, శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు పేరు ప్రఖ్యాతులు కూడా లభిస్తాయి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో క్రీడల పరంగా ప్రతిభకు కొదవలేదని, క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి ప్రపంచంలో మంచి పేరు తెచ్చే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఉండే వ్యక్తుల శరీర సౌష్టవం, శక్తి భగవంతుడు ఇచ్చిన వరం అని వాటిని క్రీడల్లో ఉపయోగించుకోవాలన్నారు. సంకల్ప బలం ద్వారా ఒలింపిక్స్ లాంటి అంతర్జాతీయ పోటీలలో రాణించే సత్తా ఉన్న క్రీడాకారులు మన ప్రాంతంలో ఉన్నారని, అరకు లాంటి మారథాన్ నులు ఉపయోగించుకొని మరింతగా మెరుగుపడాలన్నారు. ఈరోజు నిర్వహించిన మారథాన్లో 05 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరూ, 500 మంది క్రీడా కారులు పాల్గొని విజయవంతం చేయడం అరకు ఫెస్ట్ కి మరింత ఉత్సాహాన్ని, అందాన్ని తీసుకువచ్చింది అన్నారు. ఒక దేశం ఆర్థికంగా పరిపుష్టంగా లేకపోయిననూ, మిలటరీ పరంగా శక్తిమంతం కాకపోయినాను, క్రీడల ద్వారా మాత్రం ఆ దేశం యొక్క పేరు, గౌరవం, ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతుందని అందుకు ఉదాహరణ జమైకా దేశం అన్నారు. భారతదేశ ప్రపంచ సంపన్న దేశాలలో మొదటి ఐదు స్థానాల్లో ఉందని అది మనకు ఎంతో గర్వకారణమని అన్నారు. భారతదేశం లేకుండా అంతర్జాతీయ వ్యవహారాలు లేవని, ప్రపంచ రాజకీయాలను శాసిస్తుందని, ప్రపంచ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందని, శాంతి స్థాపనకు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అదే విధముగా రాబోయే ఒలింపిక్స్ లో మనము కూడా కష్టపడి గోల్డ్ మెడల్స్ సాధించి మొదటి మూడు స్థానాల్లో గర్వంగా నిలబడే విధంగా క్రీడా పరంగా మనమందరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రాంతంలో చురుకుదనం, వేగం, చైతన్యం కలిగిన ఆణిముత్యాలు ఉన్నారని వారిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు ప్రతిభ ఉన్న స్థానిక క్రీడాకారులను గుర్తించి పోటీలలో రాణించే విధంగా ప్రోత్సహించాలన్నారు. రాజకీయాల గురించి, చట్టాల గురించి మాట్లాడే దానికంటే క్రీడల గురించి ఎక్కువగా మాట్లాడే రోజులు రావాలన్నారు. స్థానిక కోచ్ సింహాద్రి లాంటి వారు చాలా మంది ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి గ్రామంలో ప్రతిభ ఉన్న క్రీడా కారులకు శిక్షణ మెరికల్లా తయారు చేయాలన్నారు. దాని ద్వారా క్రీడలపరంగా అరకు ఖ్యాతి విశ్వవ్యాప్తం అవుతుందన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు యోగాంధ్ర గురించి ఏ వేదిక మీద నైనా, దావోస్ వెళ్లినా మాట్లాడేటప్పుడు అరకు యోగ ప్రస్తావన లేకుండా ఉండదని, అది మన అరకు కు యోగ పరంగా లభించిన గుర్తింపు అన్నారు. నిర్విరామంగా విద్యార్థులచే 108 సూర్య నమస్కారాలు చేయించడం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం జరిగిందని, ఈ సందర్భంగా యోగాంధ్రలో అరుకు పేరు మార్మోగిందన్నారు. జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ యువత క్రీడల వైపు ఆసక్తి కనబరచడం వల్ల దురాలవాట్లకు దూరంగా ఉండవచ్చునని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండి వారు ఎంచుకున్న ఏ రంగంలోనైనా మెరుగ్గా రాణించగలుగుతారన్నారు. శక్తివంతమైన శరీర నిర్మాణం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అరకు మారథాన్ ఛాంపియన్స్ ను ప్రథమ బహుమతి వి రమేష్ గన్నెల గ్రామం, 15,000/-, రెండవ బహుమతి విశాల్ అభిషేక్ 10,000/-, మూడవ బహుమతి వి అప్పలస్వామి 5,000/-, నాలుగవ స్థానములో నిలిచిన జి అడ్డ, వి మోహన్ రావు గన్నెల గ్రామం సంయుక్తముగా , ఐదవ బహుమతి వి శ్యామ్యూల్ మజ్జివలస గ్రామంకి అవార్డులు, జ్ఞాపికలు అందజేశారు. మారథాన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జోన్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్నుదొర, స్థానిక గ్రామ సర్పంచ్ దాసు బాబు, డి.ఎస్.పి అభిషేక్, ఇన్చార్జ్ ఆర్డిఓ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి, డి ఎస్ టి ఓ, ఫారెస్ట్ రేంజ్ అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీహెచ్ వైద్యుల నిర్లక్ష్యం ఆరోపణలు

- బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామన్న పవన్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 31:** విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి లో వై ద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా గర్భస్థ శిశువు మృతి చెందిందని ఓ మహిళ చేసిన ఫిర్యాదు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ క ళ్యాణ్ దృష్టికి చేరింది. ఈ ఘటనపై ఆయన తక్షణం స్పందిస్తూ బాధిత కుటుంబానికి న్యా యం చేయాలని అధికారులను ఆదేశించారు.

విశాఖ పర్యటన ముగించుకుని శుక్రవారం రాత్రి తిరుగు ప్రయాణంలో ఉన్న సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో పట్నాల ఉమాదేవి అనే మ హిళ పవన్ కళ్యాణ్‌ను కలిసి తన గోడును విని పించారు. గత ఏడాది డిసెంబర్ మొదటి వా రంలో కాన్పు కోసం కేజీహెచ్‌లో చేరిన సమ యంలో వైద్యులు, సిబ్బంది తన పట్ల మరియు తన కుటుంబ సభ్యుల పట్ల నిర్లక్ష్యంగా, అమా నవీయంగా ప్రవర్తించారని ఆమె ఆరోపించారు.



కాన్పుకు నిర్దేశించిన గడువు పూర్తైనప్పటికీ సకాలంలో తగిన వైద్య చికిత్స అందించలేదని, సాధారణ కాన్పు పేరిట తీవ్ర శారీరక, మానసిక వేదనకు గురిచేశారని బాధితురాలు తెలిపారు. తన పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ స భ్యులు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలే దని, చివరి వరకు సిజేరియన్ చేయకపోవడం వల్ల మృత శిశువుకు జన్మనివ్వాల్సి వచ్చిందని వాపోయారు. ఈ ఘటనతో తాను తీవ్ర మనోవే దనకు గురయ్యానని పేర్కొంటూ, తనలాంటి పరిస్థితి మరెవరికి రాకుండా కేజీహెచ్ సిబ్బంది నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆమె ఉప ముఖ్యమం త్రిని కోరారు. మహిళ వేదన విన్న పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి, బాధిత కుటుంబాన్ని సోమ వారం రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాల యానికి తీసుకురావాలని అధికారులకు ఆదే శించారు. కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుని ప్రభుత్వం తరపున తగిన చర్యలు తీసుకుంటా మని ఆయన భరోసా ఇచ్చారు.

# కుశ లోయ జలపాతాల సందర్శన కోసం ప్రత్యేక 'రథం

## ప్రతి శని, ఆది వారాల్లో బస్సు సౌకర్యం

## పర్యాటకులు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

### - జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి.

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ పార్వతీపురం, జనవరి 31 :** ప్రకృతి సందర్శకులు, పర్యాటకుల సౌకర్యార్థం కుశ లోయలోని అద్భుతమైన జలపాతాలను సందర్శించేందుకు వీలుగా ప్రత్యేక పర్యాటక బస్సును ఏర్పాటు చేసి (రథం)కు జెండా ఊపి ప్రారంబించారు జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి. బస్సు ప్రయాణ టికెట్ కొనుగోలు చేసి తోటి పర్యాటకులతో కలిసి ప్రయానించారు కలక్టర్. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా, రవాణా సౌకర్యాలు లేని కుశ లోయ ప్రాంతానికి ఈ ప్రత్యేక బస్సు సర్వీసును అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ బస్సు సౌకర్యం ప్రతి శనివారం మరియు ఆదివారం రోజుల్లో అందుబాటులో ఉంటుందని పర్యాటకులు సురక్షితంగా, సౌకర్యవంతంగా జలపాతాల వద్దకు చేరుకునేలా బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. స్థానిక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రకృతి ఒడిలో ఉన్న కుశ లోయ జలపాతాలను వీక్షించేందుకు వచ్చే పర్యాటకులు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, ఐసీడీఎస్ పీడీ టి.కనక దుర్గ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పీడియాట్రిక్ సర్జన్ల రాష్ట్ర సదస్సు ప్రారంభం

## జన్య లోపాల నిర్వహణపై చర్చలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 31:** ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల 10వ వార్షిక పీడియాట్రిక్ సర్జన్స్ రాష్ట్ర సదస్సు విశా ఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీలో శనివా రం ఘనంగా ప్రారంభమైంది. జనవరి 31 మరి యు ఫిబ్రవరి 1 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సదస్సుకు వైద్య రంగానికి చెందిన ప్రముఖులు, అధ్యాపకులు, నిపుణు లు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సదస్సుకు ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎస్.ఎం. సంధ్యాదేవి, కింగ్ జార్జ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు అదనపు డీఎంఈ డా. ఐ. వాణి, ఆంధ్ర మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ డా. జి. బుచ్చి రాజు ముఖ్య అతిథు లుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదస్సులో ముఖ్యంగా గర్భధారణ దశలోనే గుర్తించబడే జన్య లోపాలు మరియు వాటి జననానంతర నిర్వహణపై నిపుణులు విస్తృ తంగా చర్చలు జరుపుతున్నారు. ఆధునిక వైద్య సాంకేతికతతో ఇలాంటి లోపాలను ముం దుగానే గుర్తించడం, శిశువులకు సమయానికి చికిత్స అందించడం వంటి అంశాలపై నిపుణు లు తమ అనుభవాలను పంచుకుంటున్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, ఇటువంటి శాస్త్రీయ సదస్సులు వైద్యులకు కొత్త అవగాహనను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సదస్సు విజయవం తంగా సాగాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, వైద్యులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.



## తోలాపిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పియూసి చైర్మన్ కూన రవికుమార్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ పొందూరు, జనవరి 31:** పొందూరు మండలం తోలాపి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో ఆమదాలవలస నియోజవర్గం శాసనసభ్యులు మరియు పియూసి చైర్మన్ కూన రవికుమార్ శనివారం పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి ఆయన పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇంటి వద్దకే చేరుతాయని, పింఛన్ పెంచి ఒకటో తారీకు సెలవు దినాలు అయితే ముందు రోజే పంపిణీ చేసిన ఘనత దేశ చరిత్రలోనే ఒక్క చంద్రబాబు నాయుడుకే చెందుతుందని కొనియాడారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నెల నెలా పింఛన్లు అందిస్తూ ఎన్డీఏ ప్రభుత్వం గొప్ప సేవలందిస్తోందని ఆయన పేర్కొన్నారు. తోలాపి గ్రామంలో 532 మందికి వివిధ రకాల పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన.





**గుమ్మలక్ష్మీపురం కొమరాడ, ఫిబ్రవరి.01 పెన్ పవర్.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ పార్వతీపురం కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కొమరాడ లో అగ్ని ప్రమాదాలు నివారణ పై మరియు విపత్తుల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరగకుండా,మరియు జరిగేటప్పుడు ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవలసిన చర్యలను ఆచరణాత్మకంగా వివరించడమైనది

పై అంతస్తుల లో ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తులను తాడు సహాయంతో మరియు నిచ్చెన సహాయంతో క్రిందికి దించుట పై ఆయిల్ మరియు గ్యాస్ ఫైర్లను ఆర్పే విధానాన్ని విద్యార్థుల అవగాహన కల్పిస్తూ వారి ఎదుట ఎదుట ప్రదర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పార్వతీపురం కేంద్ర అగ్నిమాపక అధికారి జి ప్రభాకర్ రావు,దళపతి ఏ రమేష్.ప్రధానచార్యులు డీ. లక్ష్మణరావు,మరియు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పొందూరు. జనవరి 31 :** ఆముదాలవలస నియోజకవర్గం శాసన సభ్యులు ఽ రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి జోరుగా సాగింది. పొందూరు మండలం కనిమెట్ట గ్రామంలో ఉదయం 6గంటలకే పించన్ల పంపిణి చేపట్టారు. మాజీ సర్పంచ్ అన్నెపు శ్రీనివాసరావుతో పాటు పలువు టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితో పాటు పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేపట్టారు. పిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగానే కూటమి ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేపట్టిందని ఈ సందర్భంగా టిడిపి నేతలు తెలిపారు.

# చెరకు పంట విస్తీర్ణం పెంచడానికి చర్యలు





- ప్రభుత్వం ద్వారా సహకారం అందించడానికి కృషి
- ఎం.ఎస్.ఎం.ఈ , సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్.

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విజయనగరం, జనవరి 31 :** జిల్లాలో చెరకు పండించే రైతులకు అవగాహన కలిగించి, చెరకు విస్తీర్ణాన్ని పెంచడానికి కృషి చేస్తామని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ , సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గతంలో చెక్కర కర్మాగారాలు పని చేసేటప్పుడు జిల్లాలో విరివిగా పండించేవారని, తిరిగి ఆ ప్రాంతాల్లో రైతులంతా చెరకు పండించేలా అవగాహన కలిగించవలసిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. రైతుకు చెరకు సాగు వలన నష్టం జరగదు అనే భరోసా లభిస్తే ముందుకు వస్తారని, అందుకోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి చెరకు సాగు, రైతుల పరిస్థితులపై సంకిలి చెక్కర కర్మాగారం ప్రతినిధులు, చెరకు పండించే ప్రాంతాల్లోని ప్రజా ప్రతినిధులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంకిలి కర్మాగారం ఈ ఏడాది మూసివేస్తారనే వదంతులు వచ్చాయని, అది ఉత్తరాంధ్రకు భారీ నష్టమని , ఆ ఫ్యాక్టరీ కొనసాగాలంటే చెరకు ఉత్పత్తి పెరగవలసిన అవసరం ఉందని అన్నారు. రైతులకు అవగాహన కలిగించి ఈ ఏడాది 4 లక్షల టన్నుల వరకు కర్మాగారానికి వచ్చేలా కృషి చేస్తామని కర్మాగారం నుండి అందించవలసిన ఇన్పుట్స్ అందించాలని కోరారు. ముఖ్యమంత్రి గారి దృష్టికి చెరకు రైతుల పరిస్థితుల్ని తీసుకువెళ్ళి ప్రభుత్వం నుండి సహకారం అందేలా కృషి చేస్తానని, త్వరలో మరో సమావేశం నిర్వహించుకొని ముందుకు వెళ్దామని తెలిపారు.

సంకిలి కర్మాగారం ప్రతినిధులు మాట్లాడుతూ విజయనగరం, శ్రీకాకుళం , మన్యం జిల్లాల్లో చెరకు సాగు క్రమంగా తగ్గుతూ వస్తోందని, చెరకు నిర్వహణా వ్యయం అధికంగా ఉంటోందని, చేతికి డబ్బులు వచ్చే సరికి ఏడాది పాటు ఎదురు చూడవలసి వస్తోందని, రైతులుకు ఎక్కువ ఆదాయం వచ్చే మొక్క జొన్న, ఆయిల్ పామ్ వంటి పంటల వైపు మరలుతున్నారని వివరించారు. తమిళనాడు, తెలంగాణా రాష్ట్రాల్లో డి.బి.టి ద్వారా రైతులకు ప్రభుత్వం నగదు జమ చేస్తోందని, మన రాష్ట్రంలో కూడా ఆ విధంగా ప్రోత్సహిస్తే రైతులు ముందుకు వస్తారని వివరించారు. మంచి విత్తనం, సబ్సిడీ, రుణాలు , రవాణా, లేబర్ తదితర సౌకర్యాలు కల్పించవలసి ఉందని తెలిపారు. చెరకు వాతావరణ పరిస్థితుల్ని తట్టుకొని నిలిచే పంట కనుక అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి రైతుకు సహకారం అందిస్తే ముందుకు వస్తారని పేర్కొన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ నుండి రైతుకు కొంత సహాయం అందించేవారని, దానిని నిలిపివేయడం వల్లనే రైతు ఆసక్తి చూపడం ఏదని అన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వం కలిసి చర్చించుకొని, రైతుకు సహకారం అందిస్తేనే చెరకు రైతుకు మేలు జరుగుతుందని, అప్పుడే ఫ్యాక్టరీ ని నిలబెట్టుకోగలమని అన్నారు . మొక్కజొన్న పంట వలన లాభం ఉన్నప్పటికీ ఈ ఏడాది మార్కెట్ పడిపోయిందని, చెరకు రైతుకు ప్రోత్సాహం అందిస్తే స్థిరమైన లాభం వస్తుందని అభిప్రాయ పడ్డారు.

జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుకు, కర్మాగారానికి ఇద్దరికీ లబ్ది చేకూరేలా ఉండాలని, పంటల మార్పిడి వైపు రైతును మళ్ళించాలని, అందుకోసం అవగాహన కలిగిస్తామని తెలిపారు. విజయనగరం, శ్రీకాకుళం, మన్యం 3 జిల్లాల్లో 4000 హెక్టార్ల లో చెరకు సాగు చేస్తున్నారని, అయితే కనీసం 10 వేల హెక్టార్ల కు పెంచాలని , గతం లో సాగు చేసే ప్రాంతాల పై ఎక్కువ దృష్టి పెట్టాలని అన్నారు.

నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణ మూర్తి మాట్లాడుతూ గతం లో రైతులతో సమావేశాలు నిర్వహించేవారని , ఫ్యాక్టరీ నుండి ఆర్థిక సహాయం అందించే వారని, ఇప్పుడు సకాలం లో కటింగ్ జరగడం లేదని, రైతుకు నమ్మకం పోయిందని, అందుకే చెరకు ఉత్పతి తగ్గిపోతోందని అన్నారు.

రాజాం శాసన సభ్యులు కోండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ రైతుకు భరోసా కలిగించాలని, మంచి సీడ్ ఇవ్వాలని, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం కూడా అందించాలని ,అప్పుడే రైతుకు నమ్మకం కలిగి చెరకు సాగు చేస్తారని అన్నారు.

బొబ్బిలి శాసన సభ్యులు బేబీ నాయన మాట్లాడుతూ 20 ఎకరలో తానూ చెరకు పండిస్తున్నానని, అనేక సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుందని, సన్న, చిన్న కారు రైతులు ఇంకా సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫిబ్రవరి లోనే ప్లాంటింగ్ చేయాలనీ , ఈ సమావేశం చాల ఆలస్యం అయ్యిందని, ఎప్పటికప్పుడు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలనీ తెలిపారు. జిల్లాలో ఏకైక వాణిజ్య పంట చెరకు అని, దీనిని ప్రోత్సహించవలసిన అవసరం ఉందని అన్నారు.

ఈ సమావేశం లో జేసి సేదు మాధవన్ , శ్రీకాకుళం, మన్యం జే సి లు వర్చువల్ గా హాజరైనారు. మూడు జిల్లాల వ్యవసాయ అధికారులు తారక రామా రావు, అన్నపూర్ణ, త్రినాధ స్వామి , కేన్ డిప్యూటీ కమీషనర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రహదారి భద్రత నియమాల గురించి అవగాహన ర్యాలీ




**పాడేరు, పెన్ పవర్ జనవరి 31:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్స్ వారి ఆధ్వర్యంలో ఈరోజు కళాశాల విద్యార్థిని విద్యార్థులు రహదారి భద్రత నియమాలు గురించి అవగాహన ర్యాలీని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎన్ రసూల్ ప్రారంభించారు. దీనిలో భాగంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యుతి యువకులు రోడ్డు భద్రత నియమాలు పాటించి, ద్విచక్ర వాహనం నడిపినప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా ఉపయోగించాలని, అందరూ డ్రైవింగ్ లైసెన్స్ లు కలిగి ఉండాలని, తెలియజేశారు. జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సాయి రమేష్ మాట్లాడుతూ.... మద్యం సేవించి వాహనాలు నడపరాదని, చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, తప్పనిసరిగా అందరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. కళాశాల నుండి మెయిన్ రోడ్డు మీదుగా విద్యార్థిని విద్యార్థులు ప్ల కార్డ్స్ తో రహదారి భద్రత నియమాల అవగాహన ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్లో ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు విద్యార్థినీ విద్యార్థులు మరియు సిబ్బందిచే రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు మీ శంకర్రావు , మత్స్యరాజు డాక్టర్ చంటిబాబు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడుబడిన స్కూల్ భవనంపై ఎమ్మెల్యే గంటా ఆగ్రహం



### తక్షణ మరమ్మతులు లేకుంటే తరలింపు ఆదేశం

**భిమిలి, పెన్ పవర్, జనవరి 31:** జీవీఎంసీ 6వ వార్డు పరిధిలోని లక్ష్మీవానిపాలెం ప్రభుత్వ పాఠశాల భవనం దుస్థితిపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం వార్డు పర్యటనలో భాగంగా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, భవనం పెచ్చులు ఊడిపోతున్న పరిస్థితిని పరి శీలించి అధికారులను అప్రమత్తం చేశారు.

విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, స్కూల్ భవనానికి తక్షణమే యుద్ధ ప్రాతిపదికన మర మ్మతులు చేపట్టాలని ఆదేశించారు. మరమ్మతు లతో సమస్య పూర్తిగా పరిష్కారం కాని పరిస్థి తిలో పాఠశాలను సురక్షిత భవనానికి తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పాఠ శాల ప్రహరీ గోడ కూడా కూలే ప్రమాదంలో ఉం దని పేర్కొంటూ, ప్రమాదాలు జరగకుండా అవ సరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, విద్యా సదుపాయాలు మరియు బోధనపై విద్యా ర్థులను అడిగి తెలుసుకున్నారు.ఇక పీఎం పా లెం చివరి బస్టాప్ సమీపంలోని హెచ్‌బీ కాలనీ పార్కును నిర్వహిస్తున్న కాలనీ అసోసియేషన్ పనితీరును ఎమ్మెల్యే అభినందించారు. పార్కు లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, సందర్శకు లకు కూర్చునే సౌకర్యాలు కల్పించడం వంటి అభివృద్ధి పనులను ప్రశంసించారు. ఇతర కాలనీల అసోసియేషన్లు కూడా ఇదే తరహాలో పార్కులను దత్తత తీసుకుని అభివృద్ధి చేయా లని సూచించారు. పార్కు అభివృద్ధికి కాలనీ వాసులు రూ.5 లక్షలు ఖర్చు చేసినట్లు తెలియజేయగా, భవిష్యత్తులో అవసరమైన పనులను జీవీఎంసీ చేపడుతుందని హామీ ఇచ్చారు.

అనంతరం పీఎం పాలెంలో ఖాళీగా ఉన్న జీవీఎంసీ స్థలాన్ని సందర్శించి, అక్కడ తక్షణమే పార్కు మరియు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు.

పీఎం పాలెం మెయిన్ రోడ్డు వద్ద డ్రైనేజీ పక్కన పేరుకుపోయిన డెబ్రీస్‌పై కూడా ఎమ్మెల్యే అసం తృప్తి వ్యక్తం చేశారు. వాటిని వెంటనే తొలగిం చాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. సంక్రాంతి ముందు నిర్వహించిన ప్రత్యేక డ్రై వ్‌లో తొలగించాల్సిన డెబ్రీస్ ఇంకా ఎందుకు క్లియర్ చేయలేదని జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఏసీపీ శాస్త్రిని ప్రశ్నించారు. డెబ్రీస్ కారణంగా ట్రాఫిక్‌కు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, యార్లగడ్డ జీవన్ కుమార్, గరే గుర్నాథ్, మాన్యాల సోంబాబు, మొల్లి లక్ష్మణ రావు, దాసరి శ్రీనివాస్, లొడగల జానకిరామ్, నాగోతి సత్యనారాయణ, కృష్ణయ్య, సంతోష్ నాయుడు, గొల్లంగి ఆనంద్ బాబు, మామిడి దుర్గారావు, అచ్యుతరావు, నాగోతి సూర్యప్ర కాశ్, పి. నాగేశ్వరరావు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1లో విజయం సాధించిన విశాఖ యువకుడు మాధవ్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 31:** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా భావించే గ్రూప్-1 పరీక్షా ఫలితాల్లో విశాఖపట్నం నగరానికి చెం దిన యువకుడు లెక్కల మాధవ్ విజయం సా ధించారు. శుక్రవారం రాత్రి విడుదలైన ఫలితా ల్లో ఆయన స్టేట్ టాక్స్ విభాగంలో అసిస్టెంట్ కమిషనర్‌గా ఎంపికయ్యారు. నగరంలోని అక్కయ్యపాలెం ప్రాంతం నరసింహనగర్‌లోని చాణక్య టవర్స్‌లో నివసిస్తున్న మాధవ్ ఈ విజయం సాధించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కుమారుడు ప్రతిష్టా త్మక ఉద్యోగానికి ఎంపిక కావడంతో తల్లిదం డ్రులు వెంకటరావు, శ్రీదేవి, సోదరుడు మనో హర్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా చాణక్య టవర్స్ నివాసితుల సంఘం సభ్యులు మాధవ్‌ను అభినందించి, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఆరో రోజుకు చేరిన సిపిఐ నిరాహార దీక్ష

### కనీసం పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు




**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 31** నడింపాలెం నుండి ఎం మాకవరం వరకు రోడ్డు నిర్మించాలని సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష ఆరో రోజుకి చేరిన కనీసం పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు. రోడ్డు నిర్మించాలంటూ ఆరు రోజులపాటు నిరాహార దీక్ష సిపిఐ జిల్లా అధ్యక్షులు పొట్టిక సత్యనారాయణ ఆధ్వర్యంలోచేపట్టిన పలువురు ప్రజా ప్రతినిధులు ఈ దీక్షకు మద్దతు ఇచ్చిన, ఎం మాకవరం సర్పంచ్, ఎంపీటీసీ రాజీనామా చేస్తానన్న పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు అంటూ సిపిఐ నాయకులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఎంపీ ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని ఉన్నత అధికారులతోనూ ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లి రోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఒక్కరోజు ముందే పెన్షన్ల పంపిణీ -- పెన్షన్ లబ్ధిదారులకు చీరల పంపిణీ

### ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు, పెన్ పవర్, జనవరి 31:**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం కొట్నాపల్లి పంచాయతీ పరిధిలోని మాసాడా, పెద్దగారువు, లోపొలం గ్రామాల్లో రాష్ట్ర జిసిసీ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడంతో పాటు మహిళా లబ్ధిదారులకు చీరలు పంపిణీ చేశారు. మండలాధ్యక్షులు బొంజుబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులతో నేరుగా మాట్లాడిన ఆయన, వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ఎన్.టి. రామారావు ప్రారంభించిన సంక్షేమ బాటను నేడు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో వృద్ధులకు 4,000 వికలాంగులకు 6,000 ఒంటరి మహిళలకు 4,000 వితంతువులకు 4,000 సికిల్ సెల్ అనీమియా బాధితులకు 10,000 పెరాల్సిస్ వంటి కఠిన వ్యాధిగ్రస్తులకు 15,000 పెన్షన్ అందజేస్తున్నామని వివరించారు.

గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమాలు పూర్తిగా నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి--సంక్షేమాలకు ఊపిరి పోసినట్లు చెప్పారు.

భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉపాధి--ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా కల్పిస్తామని కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు. ప్రజలందరికీ మంచి జరగాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం లో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు సతక బొంజుబాబు హుకుంపేట మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, బొడ్డ శ్యామ్ సుందర్ టీడీపి ప్రధాన కార్యదర్శి హుకుంపేట మండలం, సాంబే బాబురావు కొట్నపల్లి గ్రామ కమిటి అధ్యక్షుడు,కొర్ర నరసింగరావు పాతకోట పంచాయితీ టీడీపి గ్రామ కమిటి అధ్యక్షుడు,మాతే అప్పలకొండ తెలుగు రైతు అధ్యక్షుడు హుకుంపేట మండలం, పెనుమల రామలింగ టీడీపీ ప్రధాన కార్యదర్శి పాతకోట మాజీ సూపర్ సర్పంచ్, బాకురు వెంకటరమణ రాజు బాకూరు సర్పంచ్, తామర్ల సత్యనారాయణ అండిబ సర్పంచ్,సిరగం సూర్యకాంతం అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు, కొర్ర వాసుదేవ్ మాజీ సర్పంచ్ డ ఏఎంసి డైరెక్టర్, టమికే నూకరాజు,టీడీపీ నాయకులు త్రినాధ్ అచ్చిబాబు, మల్లేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.

---

## అభివృద్ధి సంక్షేమ దిశగా కూటమి ప్రభుత్వం-పల్లా శ్రీనివాసరావు



**గాజువాక పెన్ పవర్, జనవరి 31ద**పేదలకు అండగా ఉండే ప్రభుత్వం కూటమీ ప్రభుత్వం అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు .ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గాజువాక 64వ వార్డు చిన్న అక్కిరెడ్డిపాలెం లో అర్హులైన వారికి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేశారు.. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా కూటమీ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సర్వసిద్ధి అనంతలక్ష్మి , జోనల్ కమీషనర్ శేషాద్రి,వార్డ్ జనరల్ సెక్రెటరీ అప్పలరాజు,కూటమి నాయకులు షాలిని, ఈటి శ్రీను, మురళి గోవిందు తమ్మిరాజు అప్పలసత్య రావు, బీవీ రమణ, మూర్తి, చిన్న, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**గాజువాక పెన్ పవర్, జనవరి జనవరి 31** జీవీఎంసీ 66వ వార్డులో ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో కూటమి నాయకులు అందరూ కలిసి మహమ్మద్ రఫీ చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .మహ్మద్ రఫీ మాట్లాడుతూ ఒక్కరోజు ముందుగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఇంటిలో పెద్ద కొడుకుగా పెద్దన్నగా అవ్వ తాతయ్యలకు దివ్యాంగులకు వితంతువులకు పెన్షన్ ఇవ్వడం ప్రతి ఒక్క లబ్ధిదారుడు కూడా ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు వారి అవసరాలకు ముందుగా పెన్షన్ ఇవ్వడం వల్ల చాలా సంతోషంగా ఉన్నామని అన్నారు ఈ కార్యక్రమంలో విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి 66వ వార్డు మైనార్టీ నాయకులు ఆన్సర్ వల్లి మోతి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లి సాధు రావు మున్వర్ కిరణ్ కుమార్ అన్వర్ రెడ్డి మిశ్రా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఎంపీడీవో

### ప్రజలకు ఐ.వి.ఆర్ ఎస్ కాల్స్ పై అవగాహన



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 31** మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో జీడివి ప్రసాదరావు. శనివారం మండలంలోని ఆర్ కొత్తూరు గ్రామంలో పింఛన్దారులకు పింఛన్ పంచి పెడుతూ అలాగే గ్రామస్తులకు ప్రభుత్వం ద్వారా వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూడా నూకరాజు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్త నుండిస్టేట్ మైనారిటీ మోచ ఎగ్జిక్యూటివ్ మెంబర్



పార్టీకి రుణపడి ఉంటా రీమల చంద్రరావు

**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 31 :** మండల కార్యకర్త నుండి అంచెలంచెలుగా ఎదిగి స్టేట్ మైనారిటీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎన్నికైన మండలవాసి రీమల చంద్రరావు. 2014 నుండి భారతీయ జనతా పార్టీ లో చేరిన రీమల చంద్రరావు కు పార్టీ గుర్తించి మండల ఉపాధ్యక్షులుగా పనిచేసి పార్టీలో చేరినప్పటి నుండి రోజురోజుకు పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన చంద్రరావుకు తనకంటూ ఒక గుర్తింపు తేవాలనే ఉద్దేశంతో స్టేట్ మైనార్టీ మోచ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను విజయవాడ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీమైనార్టీ మోర్చా స్టేట్ అధ్యక్షులు ముఖ్యఅతిథిగా సాహిద్ భాష ఈయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రరావు మాట్లాడుతూ... పార్టీకి అన్నివేళలా బలోపేతానికి కృషి చేస్తారని నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేర్చుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## లక్ష్మీవానిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**భిమిలి, పెన్ పవర్, జనవరి 31 :**జీవీఎంసీ 6వ వార్డు పరిధిలోని లక్ష్మీవానిపా లెంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శనివారం ని ర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు వృద్ధు లు, వికలాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులు పెన్షన్లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజలకు సేవలు అందిస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 63 లక్షల మందికి ప్రతి నెల రూ. 2,800 కోట్లు పెన్షన్ల రూపంలో అందిస్తున్నామని పేర్కొన్నారు. తాజాగా ఈ నెలలోనే కొత్తగా 8 వేల మందికి స్పౌజ్ పెన్షన్ల కింద సుమారు రూ. 3 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుం టున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సం క్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ వి. అయ్య ప్ప నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గరే గుర్నాథ్, దాసరి శ్రీనివాస్, యార్లగడ్డ జీవన్ కుమార్, మన్యాల సోంబాబు, మొల్లి లక్ష్మణరావు, లొడగల జానకిరామ్, నాగోతి సత్యనారాయణ, మామిడి దుర్గారావు, పోతిన ప్రసాద్, కె. అచ్యుతరావు, సంతోష్ నాయుడు, కృష్ణయ్య, పి. నాగేశ్వరరావు, వరప్రసాద్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన బలోపేతమే లక్ష్యం..

# గంగులయ్యపై ఆరోపణలు దురుద్దేశపూరితమే!

### డాక్టర్ గంగులయ్య పై ఆరోపణలు ఖండించిన జనసేన నాయకులు

### పదవుల దాహంతోనే ఆరోపణలు!

**గూడెం కొత్త వీధి/చింతపల్లి,పెన్ పవర్,జనవరి 31:** పాడేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య పై కొంతమంది చేస్తున్న తప్పుడు ఆరోపణలను చింతపల్లి మండలం, గూడెం కొత్తవీధి మండలాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిపై ఆధారరహిత విమర్శలు చేయడం సరికాదని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ కోసం ఆరోపణలు చేస్తున్న వారు తాము పార్టీ అభివృద్ధికి ఎంత మేరకు కృషి చేశారో ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. డాక్టర్ వంపూరు గంగులయ్య ప్రజారాజ్యం కాలం నుంచే మెగా అభిమానిగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, జనసేన పార్టీ స్థాపన నాటి నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. పాడేరు నియోజకవర్గంలో జనసేన పార్టీ ఈ స్థాయికి ఎదగడానికి గంగులయ్య కృషి కీలకమని, ఈరోజు పలువురు పార్టీ పదవులు అనుభవిస్తున్నారంటే అందుకు ఆయన చేసిన సేవలే కారణమని తెలిపారు. అంతేకాకుండా, ఆర్థికంగా కూడా పార్టీకి, కార్యకర్తలకు అండగా నిలిచిన వ్యక్తి గంగులయ్య గారేనని వెల్లడించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు విరుద్ధంగా, పదవుల ఆశతో ప్రత్యర్థి పార్టీల కుట్రలకు లోనవడం సమంజసం కాదని నాయకులు అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యొక్క ఆలోచనా విధానంతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండగా, జనసేన పార్టీ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుకుంటున్న తరుణంలో కొంతమంది పార్టీని బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ, జనసేన పార్టీని బలపరిచే దిశగా అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని, పార్టీ అధినేత ఆదేశాల మేరకు నియమితులైన పాడేరు ఇంచార్జ్ డాక్టర్ గంగులయ్య పై విమర్శలు చేయడం పార్టీకి నష్టం కలిగించడమేనని స్పష్టం చేశారు. వ్యక్తిగత ఆరోపణలను వీడి, జనసేన పార్టీని కుటుంబంగా భావించి ఐక్యంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్ల వీర వెంకట్, చింతపల్లి పంచాయతీ అధ్యక్షులు సుర్ల వీరేంద్ర కుమార్, చింతపల్లి ప్రధాన కార్యదర్శి చిన్ని రాజబాబు, పెదబరడ పంచాయతీ అధ్యక్షులు కూడ రామకృష్ణ, వసుపరి ప్రసాద్ (పీఏసీఎస్ మాజీ చైర్మన్), యూత్ అధ్యక్షులు గాజుల శ్రీను, జీకే వీధి పంచాయతీ అధ్యక్షులు గడుతూరి పరమేశ్వరరావు, వంచుల పంచాయతీ ఉపాధ్యక్షులు గుండ్ల రఘువంశి, వంచుల ప్రధాన కార్యదర్శి పాంగి శ్రీను, రింతాడ పంచాయతీ ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్, రింతాడ పంచాయతీ కోశాధికారి సాగిన బ్రహ్మాజీ పడాల్, కొమ్మంగి పంచాయతీ అధ్యక్షులు పొటుకూరి జయరాజ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ? పోలీసు శాఖలో సుదీర్ఘ ప్రస్థానం: జి. వెంకటేశ్వరావు, ఏ ఏ ఓ , కె. గోవింద రావు, ఎస్సై , శ్రీ జి. వి. ఎస్. సుబ్రహ్మణ్యం ఏ ఎస్ ఐ లా కు పదవీ విరమణాంతరం ఘనంగా వీడ్కోలు





**పాడేరు, పెన్ పవర్,జనవరి 31:**పోలీసు శాఖలో సుమారు మూడున్నర దశాబ్దాల పాటు నిష్కళంకమైన సేవలు అందించి పదవీ విరమణ పొందిన జి. వెంకటేశ్వరావు, ఏ ఏ ఓ కె. గోవింద రావు, ఎస్సై జి. వి. ఎస్. సుబ్రహ్మణ్యం ఏఎస్ఐ అల్లూరి జిల్లా పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో రిటైర్మెంట్ సిబ్బందిని కుటుంబ సమక్షంలో

శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

ఎస్పీ , అమిత్ బర్దర్ ,ఐపీఎస్

" పోలీస్ శాఖలో సుధీర్ఘ కాలం పాటు విజయవంతంగా సేవలు అందించడం అభినందనీయం. పదవీ విరమణ తర్వాత కూడా వారు ఆరోగ్యంగా ఉండటం సంతోషకరం. రిటైర్మెంట్ తర్వాత ఏవైనా సమస్యలు ఉంటే (రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటివి) పరిష్కరించడానికి 'మేము' ఎప్పుడూ సిద్ధంగా ఉంటాము. మీరు శాఖ నుండి విడిపోయినా, మీ అనుభవం భవిష్యత్తులో పోలీస్ సిబ్బందికి మరియు పోలీస్ శాఖకు ఎంతో అవసరం మరియు వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి. ఆర్ వివిఎస్ అభిషేక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు, డి సీ ఆర్.బి ఇన్స్పెక్టర్ జి. సంజీవ రావు, పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ దీనభందు, మినిస్ట్రియల్ సిబ్బంది, ఇతర అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పదవి విరమణ చేసిన సిబ్బందితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- **ఫిబ్రవరి 28 లోగా దరఖాస్తులు చేసుకోవాలి: ప్రిన్సిపాల్ నరసింహమూర్తి**



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 31 :**

కొయ్యూరు గురుకుల పాఠశాలలో2026-27 విద్య సంవత్సరానికి సంబంధించి ఐదవ తరగతి ప్రవేశాలకు గాను అలాగే 6,8, 9 వ తరగతుల్లో మిగులు సీట్లు భర్తీకి గాను ఆసక్తిగల విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించనున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింంమూర్తి ఒక ప్రకటనలోతెలిపారు. ఐదవ తరగతికి 80 సీట్లు, ఆరవ తరగతి 30 సీట్లు, ఎనిమిదవ తరగతి ఐదు సీట్లు, 9వ తరగతి మూడు సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఫిబ్రవరి 28 లోగా ష్ట్రజూం. ఖజ్ఞ్షస్త్రబతీబనబశ్రీఖఎ.ఖజూ. స్త్రశీజ. అఅ వెబ్ సైట్ లో ఆన్లైన్లో గాని, లేదా పాఠశాలకు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.

## ఆనందపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్నిఅభినందించిన గ్రామీణ వైద్యుల సంఘం



**ఆనందపురం, పెన్ పవర్ జనవరి 31:** ఆనందపురం మండలం వేములవలస గ్రామంలోని ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆనందపురం ప్రెస్ క్లబ్ నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత ప్రశంసనీయమని పేర్కొన్నారు. గ్రామీణ వైద్యుల సేవలను వెలుగులోకి తీసుకువచ్చేది పత్రికలేనని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా పత్రికలు నిలుస్తున్నాయని అన్నారు.
ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డబ్బీర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్ఎంపీ వైద్యులు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి దొంతల చిన్న శ్రీను మాట్లాడుతూ వైద్యులు దైవంతో సమానమని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స అందించేది గ్రామీణ వైద్యులేనని తెలిపారు. గ్రామీణ వైద్యులు సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని, వృత్తి నిర్వహణలో సేవాభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ రెడ్డి విజయ్ లక్ష్మయ్య మాట్లాడుతూ మూడు దశాబ్దాల కల అయిన ప్రెస్ క్లబ్ ఏర్పాటు సాకారమైందని ఆనందం వ్యక్తం చేశారు. కోశాధికారి రౌతు నాగరాజు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ఇంటికే వెళ్లి వైద్య సేవలు అందించేది గ్రామీణ వైద్యులేనని గుర్తుచేశారు. మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నప్పటికీ గ్రామాల్లో ప్రాథమిక వైద్యం అందించడంలో ఆర్ఎంపీ వైద్యుల పాత్ర కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ అడ్వైజర్ మరియు కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ కార్యదర్శి కోన ప్రకాష్, జోనల్ కోశాధికారి పచ్చిపులుసు కనకారావు, మండల అధ్యక్ష కార్యదర్శులు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, జె. నాగేశ్వరరావు,
పడాల వినోద్ కుమార్, గొట్టుముక్కల రఘు, శ్రీనివాస్, వాసు, పద్మ, సరస్వతి, కేశవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.అలాగే ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డబ్బీర్ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దొంతల చిన్న శ్రీను, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ రెడ్డి విజయ్ లక్ష్మయ్య, ట్రెజరర్ రౌతు నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ ఎరుకొండ అప్పలరాజు, కార్యదర్శి దళాయి శివ, సభ్యులు రెడ్డి విజయ రామయ్య, టి. ఎన్. మూర్తి, ఉప్పాడ నవీన్, వెన్ని అప్పల రాజు, ముడసల శ్రీను తదితరులు పాల్గొన్నారు.ద

## ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి శ్రేణులు



గాజువాక : పెన్ పవర్, జనవరి 31 జీవీఎంసీ 26వ వార్డులో ఇంద్ర కాలనీ, సీతారామ నగర్, అజిమాబాద్, కైలాష్ నగర్, బాల చెరువు రోడ్డు, ఉదయం 9 గంటల లోపే ఒకరోజు ముందుగా, అవ్వ తాతలకి, దివ్యాంగులకి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , భవిష్యత్తు నాయకుడు ఐటి మంత్రి నారా లోకేష్ బాబు గాజువాక ముద్దుబిడ్డ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో వార్డు కార్యవర్గం, అధ్యక్షుడు గోమాడ వాసు, కార్యదర్శి ఎండి మూర్తిజ్, క్లస్టర్, ఐడిబిఐ వార్డు నాయకులు పెంటకోట పవన్ మైనారిటీ వార్డు అధ్యక్షుడు, మహమ్మద్ భాష, వార్డు ట్రెజరర్ సీనియర్ నాయకులు, లక్కోజి లక్ష్మణరావు, బూతు, ఇన్చార్జులు తెలుగుదేశం నాయకులు పాల్గొనడం జరిగింది, ఉదయాన్నే ఒక్కరోజు ముందుగా మాకు ఒక ధైర్యాన్ని ఇస్తున్న కుటుంబాన్ని చూసినట్టు ఉంది అంటూ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మన గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీకి పిలుపు




**ఆనందపురం ,పెన్ పవర్ , జనవరి 31:**సమాజంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యవసరమని స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ వైద్యుల బృందం పిలుపునిచ్చాయి. ఓ ఎస్ జి ఫౌండేషన్ అధ్యక్షతన భీమిలి నియోజకవర్గంలో విస్తృత ర్యాలీ సోమవారం 8 గంటలకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, చిన్న వయసులోనే బైకులు నడపడం, అధిక వేగంతో ప్రయాణించడం వంటి ప్రమాదకర చర్యలు సమాజానికి పెను ముప్పుగా మారుతున్నాయని వారు పేర్కొన్నారు. రోడ్డు నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.
ఈ ర్యాలీ ఆనందపురం మండలం వేములవలస పెట్రోల్ బంక్ వద్ద ప్రారంభమై ఆనందపురం పూల మార్కెట్ సర్కిల్ మీదుగా వాటర్ ట్యాంక్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగనుంది.
కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ పాపారావు, ఆనందపురం సీ ఐ వాసునాయుడు, స్వచ్ఛంద సేవకులు, గ్రామీణ వైద్యుల బృందం పాల్గొంటున్నారు.
సమాజ భద్రత కోసం, రేపటి తరాల ప్రాణాల రక్షణ కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. భీమిలి నియోజకవర్గంలోని యువత, ప్రజలు, స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని దిగ్విజయంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.
రోడ్డు భద్రత పాటిద్దాం -- ప్రాణాలను కాపాడుదాం.
ఇది మన బాధ్యత... ఇది మన సమాజం.

# సంక్షేమం,అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు...





### శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు.
### వెదురుపల్లిలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ.....

నాతవరం,పెన్ పవర్ ( జనవరి 31): సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూనే మరోవైపు నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.శనివారం అనకాపల్లి జిల్లా నాతవరం మండలం వెదురుపల్లి గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.?ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు గ్రామంలోని ఇంటింటికీ స్వయంగా వెళ్లి,అవ్వాతాతలను ఇతర లబ్ధిదారులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. రేపు ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లను లబ్ధిదారుల చేతికి అందించారు.?అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా ఒకటవ తేదీనే పింఛన్లు అందించడాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, సెలవు రోజులు వచ్చినప్పటికీ పేదలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని వివరించారు.నాతవరం మండలం వెదురుపల్లి పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పీకర్ తెలిపారు.వెదురుపల్లి గ్రామంలో ఇప్పటికే మూడు రోడ్ల నిర్మాణానికి రూ. 88 లక్షలు వెచ్చించి పనులు పూర్తి చేశామన్నారు.నాతవరం మండలంలో సిసి రోడ్లు, డ్రైన్లు, స్మశానాల అభివృద్ధికి సంబంధించి 167 ఉపాధి హామీ (చీ=జు+ూ) పనులకు సుమారు రూ.15 కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు.తాజాగా నాతవరం మండలానికి రూ. 5 కోట్ల 24 లక్షలు కేటాయించగా అందులో వెదురుపల్లి పంచాయతీకి రూ.12 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు.
?రాష్ట్రవ్యాప్తంగా 62,94,832 మంది పింఛనుదారులకు నెలకు రూ. 2,724 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు స్పీకర్ వివరించారు. అనకాపల్లి జిల్లాలో 2,54,881 మందికి రూ. 107.87 కోట్లు, నర్సీపట్నం నియోజకవర్గంలో 41,372 మందికి రూ. 17.58 కోట్లు, నాతవరం మండలంలో 10,961 మందికి రూ. 4.58 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు.ఒక్క వెదురుపల్లి పంచాయతీలోనే 234 మంది లబ్ధిదారులకు రూ. 9.52 లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు.వెదురుపల్లి గ్రామంలో మొత్తం 1516 జనాభా ఉండగా,



వీరిలో పురుషులు 743, మహిళలు 773 మంది ఉన్నారు. గ్రామంలో 561 ఇళ్లు, 546 రేషన్ కార్డులు ఉన్నాయని అధికారులు వివరించారు.?ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ,టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, పారుపల్లి చినబాబు,జనసేన నాయకులు సూర్య చంద్ర,బూత్ కమిటీ సభ్యులు బొద్దు శివ గ్రామ పార్టీ నాయకులు, మహిళలుతదితరులు పాల్గొన్నారు.

# నాతవరం - తాండవ రహదారి కష్టాలకు విముక్తి....





### రూ. 3.50 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు...

నాతవరం,పెన్ పవర్ (జనవరి 31): ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నాతవరం నుండి తాండవ రిజర్వాయర్ వెళ్లే రహదారికి మోక్షం లభించింది.ఈ మార్గంలో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శనివారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.పనుల ప్రారంభ సూచికగా కొబ్బరికాయ కొట్టి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం దశాబ్దాల కల అని పేర్కొన్నారు.గతంలో ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉండటం వల్ల జాప్యం జరిగిందని దానిని ప్రత్యేక చొరవతో ఆర్అండ్‌బీ (=ఒదీ) శాఖకు బదిలీ చేయించి, రోడ్డు నిర్మాణం కోసం రూ.3.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.
?ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్,పారుపల్లి కొండబాబు, నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, గన్నవరం పీఏసీఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు, తాండవ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ ఎం.జోగు బాబు, సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు ఇనపసప్పల సత్య,జనసేన పార్టీ నాయకులు సూర్య చంద్ర,మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి, మండల టిడిపి సోషల్ మీడియా కన్వీనర్ శెట్టి గోపి, ఎంపీటీసీలు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విజ్ఞాన్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ కు పరిశ్రమల అవగాహనకై సందర్శన






**గాజువాక పెన్ పవర్, జనవరి 31**విజ్ఞాన్ దువ్వాడ విద్యార్థులకై ఎం ఎస్ ఎమ్ ఈటెక్నాలజీ సెంటర్, అచ్చుతాపురం, విశాఖపట్నం లో పరిశ్రమ దర్శనం నిర్వహించింది
విశాఖపట్నం, జనవరి 31, 2026:
విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ ఆటోనమస్, దువ్వాడ, రెండవ సంవత్సరం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ఎం ఎస్ ఎమ్ ఈ టెక్నాలజీ సెంటర్, అచ్చుతాపురం, విశాఖపట్నంలో పరిశ్రమ దర్శనాన్ని నిర్వహించింది. ఈ దర్శనం ద్వారా విద్యార్థులు ఆధునిక పరిశ్రమ పద్ధతులు, సాంకేతిక వినూత్నతలను ప్రత్యక్షంగా అనుభవించడానికి అవకాశం కలిగింది. ఎం ఎస్ ఎమ్ ఈ టెక్నాలజీ సెంటర్, విశాఖపట్నం, సూక్ష్మ, చిన్న మరియు మధ్యస్థాయిలోని వ్యాపారాలను ఆధునిక సాంకేతిక మద్దతు, నైపుణ్య అభివృద్ధి, పరిశ్రమ శిక్షణ ద్వారా ప్రోత్సహించే ప్రధాన సంస్థ. సెంటర్ ద్వారా విద్యార్థులు తయారీ ప్రక్రియలు, ఆధునిక యంత్రాంగాలు, మరియు వినూత్న పరిష్కారాలను ప్రత్యక్షంగా చూసి పరిశీలించగలరు, తద్వారా వారు నిజజీవిత పరిశ్రమ అనువర్తనాలపై అవగాహన పొందుతారు.
మొత్తం 127 మంది విద్యార్థులు పాల్గొని, ఫ్యాకల్టీ సభ్యులు డా. ఎమ్. కరుణ, పి. మమతాదేవి, పి. గణేష్, మరియు ఎస్. వెంకట ఆనంద్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని జె. విజయశ్రీ, ఇండస్ట్రియల్ విజిట్ కోఆర్డినేటర్ సమన్వయించారు.
ఈ సందర్భంలో ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్, రెక్టర్ డా. వి. మధుసూదన్ రావు, మరియు ఈసీఈ విభాగాధిపతులు డా. ఆర్. ఉమామహేశ్వరి, డా. పి. సంతోష్ ఎం ఎస్ ఎమ్ ఈ టెక్నాలజీ సెంటర్‌కు ధన్యవాదాలు తెలిపారు, విద్యార్థులకు పరిశ్రమ కార్యకలాపాలపై విలువైన అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సతీష్ కుమార్ సేవలు అభినందనీయం



**గూడెంకొత్త వీధి,పెన్ పవర్, జనవరి 31:**మారుమూల గ్రామంలో విద్యా బోధన లో ఏంటిఎస్ ఉపాధ్యాయుడు జి. సతీష్ కుమార్ చేసిన సేవలు అభినందనీయమని జీకే వీధి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. పల్లవి అన్నారు. మండలంలోని మారుమూలన ఉన్న పీకే గూడెం పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన సతీష్ కుమార్ ను శనివారం ఆశ్రమ పాఠశాలలో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గిరిజన బాలలకు విద్యను అందించడంలో సతీష్ కుమార్ ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. తక్కువ సమయంలో బాలబాలికలకు మెరుగైన విద్యను అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం ముక్కలు కామేశ్వరరావు, ఉపాధ్యాయులు మల్లేశ్వరరావు, దారబాబు, లక్ష్మణరావు, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవలస బస్టాండులో అస్తవ్యస్త పార్కింగ్





- గాలికి వదిలేసిన ప్రయాణీకుల భద్రత
- ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్యంపై విమర్శలు

**శృంగవరపుకోట, పెన్ పవర్ జనవరి 31 :**నెలరోజులపాటు నిర్వహించిన జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నేటితో ముగిసినా, శృంగవరపుకోట పరిధిలో ప్రయాణీకుల భద్రత మాత్రం ప్రశ్నార్థకంగానే ఉంది. ముఖ్యంగా శృంగవరపుకోట ఆర్టీసీ డిపో పరిధిలోని కొత్తవలస బస్టాండులో నెలకొన్న అవ్యవస్థపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విధి నిర్వహణలో ఉన్న కొంతమంది కండక్టర్లు తమ ప్రైవేటు అవసరాల కోసం ఆర్టీసీ బస్సులను నచ్చిన చోట నిలిపివేయడం, కొన్ని దుకాణాల వద్ద నిమిషాల కొద్దీ బస్సులను నిలిపి వ్యాపారులకు లబ్ది చేకూర్చడం వంటి చర్యల వల్ల ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బస్టాండులో నిలపాల్సిన బస్సులను అక్కడ నిలపకుండా, ప్రయాణీకులను తొందరపెట్టి దిగమంటూ ప్రవర్తించడం, మిగిలిన సమయాన్ని వ్యక్తిగత పనులకు వినియోగించుకోవడం పరిపాటిగా మారిందని ప్రయాణీకులు వాపోతున్నారు. ఇంకా గమ్యస్థానానికి చేరుకున్న వెంటనే ప్రయాణికులు పూర్తిగా దిగకముందే కండక్టర్లు బస్సును వదిలి వెళ్లిపోవడం వల్ల, ఎక్కేందుకు వచ్చే ప్రయాణికులు, దిగాల్సిన ప్రయాణికుల మధ్య తోపులాటలు చోటుచేసుకుంటున్నాయి.

ఈ పరిస్థితుల్లో ముఖ్యంగా చిన్నపిల్లలతో ప్రయాణించే మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో కొత్తవలస బస్టాండులో పార్కింగ్ సమస్య గత మూడు సంవత్సరాలుగా తీవ్రమైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్కింగ్‌కు కేటాయించిన స్థలాన్ని గుత్తేదారులు ఇష్టానుసారంగా నిర్వహించడం వల్ల బస్టాండ్ మొత్తం అస్తవ్యస్తంగా మారింది. బస్సులు నిలిపే ప్రాంతానికి సమీపంలో "నో పార్కింగ్" అని స్పష్టంగా ఉన్నా, ప్రైవేటు వాహనాలు అక్కడే నిలిపినా ఎలాంటి నియంత్రణ, జరిమానాలు లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. పార్కింగ్ స్థలాల్లోనే కాకుండా ప్రతి చోటా వాహనాలు నిలిపివేయడం వల్ల బస్టాండులో నడిచే పరిస్థితి కూడా కష్టంగా మారింది. మరుగుదొడ్డి వద్ద కూడా వాహనాలు నిలిపివేయడంతో అత్యవసర సమయంలో అక్కడికి వెళ్లాల్సిన మహిళలు సంకోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇది మహిళల ఆరోగ్యంపై ప్రభావం చూపడమే కాకుండా, స్త్రీల హక్కులకు భంగం కలిగించే అంశంగా స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితులను చక్కదిద్దాల్సిన బాధ్యత డిపో మేనేజర్లదే అయినా, ఇప్పటివరకు వచ్చిన అధికారులు సమస్యను పట్టించుకోకపోవడం వల్ల మొత్తం వ్యవస్థపై విమర్శలు వస్తున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరి అసమర్థత కారణంగా ఆర్టీసీ ప్రతిష్ఠకు మచ్చ పడుతోందని, సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు, స్థానికులు కోరుతున్నారు.


03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-

'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


## విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

- లబ్ధిదారులు ఇళ్లకు స్వయంగా వెళ్ళిన ఎమ్మెల్యే గణబాబు





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 31 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 60, 59వ వార్డుల్లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నెలవారి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు పెన్షన్ లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ పెన్షన్ మొత్తాన్ని అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారుల వరకు చేరాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గణబాబు తెలిపారు.

వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర పెన్షన్ లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేయడం ద్వారా లబ్ధిదారుల్లో భరోసా మరింత పెరుగుతోందని అన్నారు.

అలాగే 90వ వార్డులో టీడీపీ యువనేత, గణబాబు తనయుడు మౌర్య సింహ నెలవారి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడమే తమ లక్ష్యమని, సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొని పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. పెన్షన్లు ఇంటివద్దకే అందడంతో లబ్ధిదారులు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఒకే రాత్రి మూడు ఇళ్లల్లో చోరీ.



**కురుపాం,ఫిబ్రవరి,01.పెన్ పవర్.** దొంగలు బీభత్సం.రంగంలోకి క్లూస్ టీమ్.కురుపాం మండల కేంద్రంలో ఒకే సమయంలో శనివారం రాత్రి మూడు ఇల్లులో చోరీకి పాల్పడ్డారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు గ్రామంలో ఒకే రాత్రి సమయంలో మూడు ఇళ్లలో దొంగలు చోరీకు పాల్పడ్డారని.దొంగతనం జరిగిన మూడు ఇళ్ల యజమానులు గ్రామంలో లేరని అదే సమయాన్ని అదునుగా తీసుకొని దొంగతనానికి పాల్పడినట్టు స్థానికులు తెలిపారు.మూడు ఇళ్లల్లో ఎంత మొత్తంలో దొంగలించబడ్డాయి అనేది ఆ ఇంటి యజమానులు వస్తేగాని పూర్తి సమాచారం తెలియాల్సి ఉంటుందని,స్థానికులు తెలిపారు.విషయం తెలుసుకున్న కురుపాం ఎస్ఐ నారాయణరావు, సీఐ హరి,సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీమ్ ద్వారా వేలిముద్రలు సేకరించి దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు దర్యాప్తు పూర్తయిన తర్వాత వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి శ్రేణులు



**గాజువాక : పెన్ పవర్, జనవరి 31** జీవీఎంసీ 66వ వార్డులో ఇంద్ర కాలనీ, సీతారామ నగర్, అజిమాబాద్, కైలాష్ నగర్, బాల చెరువు రోడ్డు, ఉదయం 9 గంటల లోపే ఒకరోజు ముందుగా, అవ్వ తాతలకి, దివ్యాంగులకి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , భవిష్యత్తు నాయకుడు ఐటి మంత్రి నారా లోకేష్ బాబు గాజువాక ముద్దుబిడ్డ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో వార్డు కార్యవర్గం, అధ్యక్షుడు గోమాడ వాసు, కార్యదర్శి ఎండి మూర్తిజ్, క్లస్టర్, ఐడిబిఐ వార్డు నాయకులు పెంటకోట పవన్ మైనారిటీ వార్డు అధ్యక్షుడు, మహమ్మద్ భాష, వార్డు ట్రెజరర్ సీనియర్ నాయకులు, లక్కోజి లక్ష్మణరావు, బూతు, ఇన్చార్జులు తెలుగుదేశం నాయకులు పాల్గొనడం జరిగింది, ఉదయాన్నే ఒక్కరోజు ముందుగా మాకు ఒక ధైర్యాన్ని ఇస్తున్న కుటుంబాన్ని చూసినట్టు ఉంది అంటూ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మన గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తిరుపతి లడ్డు విషయంలో తప్పుడు ప్రచారం



- చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదు
- మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 31 :** జీవీఎంసీ 59వ వార్డు, ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తుల ఆరాధ్య దైవమైన తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారి లడ్డు ప్రసాదం విషయంలో జంతు కొవ్వు కలిపారంటూ తప్పుడు ప్రచారం చేశారంటూ చంద్రబాబు నాయుడు తీవ్రంగా తప్పు చేశారని, రాజకీయ స్వలాభం కోసం పవన్ కళ్యాణ్‌తో కలిసి ఈ వ్యవహారాన్ని రాజకీయం చేశారని మాజీ శాసనసభ్యులు మళ్ల విజయప్రసాద్ విమర్శించారు. ఇటువంటి ఆరోపణలు చేసిన వారు తప్పనిసరిగా శిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పార్టీ ఆదేశాల మేరకు శనివారం 59వ వార్డు మాజీ సైనికుల కాలనీలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు తిరుపతి ప్రసాదం లడ్డూలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, తిరుమల లడ్డు ప్రసాదం పవిత్రతపై అనవసరమైన సందేహాలు కలిగించేలా ప్రచారం చేయడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. ఇటువంటి అంశాలతో రాజకీయ లాభాలు పొందాలనే ప్రయత్నాలు సమాజంలో విభేదాలను పెంచుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, పార్టీ పరిశీలకులు చింతలపూడి వెంకట రామయ్య, కార్పొరేటర్లు బల్ల లక్ష్మణ్ రావు, పి.వి. సురేష్, గుండపు నాగేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే వార్డు అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ, ఎలగడ రాజు, బిశెట్టి గణేష్, జియాని మారుతి, పార్టీ పరిశీలకులు బోగవల్లి నాగభూషణం, పూండి మల్లేశ్వరరావు, గొందేశి సత్యనారాయణ రెడ్డి, యల్లపు వెంకటేశ్వర రావు, బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి, ఆళ్ల పైడిరాజు, ఎదురు సత్యనారాయణ రాజు, నరేష్, మళ్ల ధనలత, కాకీ సరోజ, పులపర్తి సూర్యారావు, వెదుళ్ళ శ్రీను, పిలక రమణారెడ్డి, చత్రపాల్, ఖాన్, నక్క సూర్యనారాయణ, చరకాపు బుజ్జి, గుడాల బాబురావు, అదిపాక అప్పారావు, అర్జున్, ఉద్ద భాస్కర్, చుక్క వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**గాజువాక పెన్ పవర్, జనవరి జనవరి 31:** జీవీఎంసీ 66వ వార్డులో ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో కూటమి నాయకులు అందరూ కలిసి మహమ్మద్ రఫీ చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .మహ్మద్ రఫీ మాట్లాడుతూ ఒక్కరోజు ముందుగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఇంటిలో పెద్ద కొడుకుగా పెద్దన్నగా అవ్వ తాతయ్యలకు దివ్యాంగులకు వితంతువులకు పెన్షన్ ఇవ్వడం ప్రతి ఒక్క లబ్ధిదారుడు కూడా ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు వారి అవసరాలకు ముందుగా పెన్షన్ ఇవ్వడం వల్ల చాలా సంతోషంగా ఉన్నామని అన్నారు ఈ కార్యక్రమంలో విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి 66వ వార్డు మైనార్టీ నాయకులు ఆన్సర్ వల్లి మోతి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లి సాధు రావు మున్వర్ కిరణ్ కుమార్ అన్వర్ రెడ్డి మిశ్రా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ:

టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



**పాడేరు, పెన్ పవర్, జనవరి 31:** అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మండలం రేకులకోలని గ్రామంలో టీడీపీ కూటమి నాయకుల ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు స్వయంగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, సామాజిక పింఛన్ మొత్తాన్ని వెయ్యి రూపాయలు పెంచి అందించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని పేద, బడుగు, బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.వితంతు పింఛన్‌లు, వికలాంగుల పింఛన్‌లు,వృద్ధాప్య పింఛన్‌లు, కళాకారుల పింఛన్‌లు, అనారోగ్య బాధితులకు సంబంధించిన పింఛన్‌లను దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్ అందించడం జరిగింది. పింఛన్ పొందిన లబ్ధిదారులు ప్రభుత్వం తమ కష్టాలను గుర్తించి ముందస్తుగా పింఛన్ పంపిణీ చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని.అలాగే కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతను మరోసారి చాటిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు అమలు చేయదానికి టీడీపీ కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు పెనుమల రవి కుమార్, కుడి రమేష్ నాయుడు, టీడీపీ నాయకుడు కర్జా అచ్చిబాబు, ఉబ్బేటి శివ సాగర్ తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలకు పటిష్ట బందోబస్తు




క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 31** :అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం మరియు ఏకరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.
శనివారం ఆయన అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, ఎస్.బి డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఉత్సవాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.
అమ్మవారి రథయాత్ర సాగే పురవీధులను ఎస్పీ స్వయంగా పరిశీలించి, రథం కదిలే సమయంలో జనసందోహం అధికంగా ఉండే ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని, రద్దీని సమర్థవంతంగా నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే స్టేజ్ ప్రోగ్రాములు, జానపద కళాకారుల ప్రదర్శనలు, నేలవేషాల ప్రాంతాల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశమున్నందున ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.
అలాగే రింగ్ రోడ్డు సెంటర్ వద్ద ఏర్పాటు చేసే భారీ బాణాసంచా ప్రదర్శన సందర్భంగా అగ్నిప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలను సురక్షిత దూరంలో ఉంచేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉత్సవాల సమయంలో పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని, పార్కింగ్ ప్రాంతాల వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించి వాహనాల క్రమబద్ధీకరణ చేయాలని తెలిపారు.
ఈ ఉత్సవాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ప్రజలంతా పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ కోరారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు బాల సూర్యారావు, ప్రేమ్ కుమార్, వెంకట నారాయణతో పాటు ఇతర అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## 36 ఏళ్ల అంకిత సేవలకు ఘన వీడ్కోలు

ఏఆర్ హెచ్‌సీ వెంకటనారాయణకు అనకాపల్లి జిల్లా పోలీసుల సన్మానం





**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 31:** పోలీసు శాఖలో నిష్కళంకమైన సేవలకు ప్రతీకగా నిలిచిన ఏ.ఆర్ హెచ్‌సీ ఎన్. వెంకటనారాయణ పదవీ విరమణ సందర్భంగా అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది. సుమారు 36 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తూ క్రమశిక్షణ, నిబద్ధతతో సేవలందించిన ఆయన ప్రయాణం అభినందనీయమని పలువురు అధికారులు ప్రశంసించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో అదనపు ఎస్పీలు ఎం. దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటనారాయణ గారిని ఆయన సతీమణితో కలిసి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, “1990లో పోలీసుశాఖలో అడుగుపెట్టిన వెంకటనారాయణ 36 ఏళ్ల పాటు విజయవంతంగా సేవలందించడం గర్వకారణం.
పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా ఉండటం ఆనందంగా ఉంది. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించిన ఏ సమస్య వచ్చినా ‘రిటైర్మెంట్ గ్రూప్’ ఎప్పుడూ మీకు తోడుగా ఉంటుంది. మీ అనుభవం భవిష్యత్తులో ఏఆర్ సిబ్బందికి, శిక్షణ కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుంది” అని తెలిపారు.
అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు మాట్లాడుతూ, “వెంకటనారాయణ ఎంతో చురుకైన, నిబద్ధత గల అధికారి. ఓపెన్ హార్ట్‌తో సహచరులతో మెలగడం ఆయన ప్రత్యేకత. ఏ పనినైనా బాధ్యతగా పూర్తి చేసే స్వభావం ఆయనది. ఆయన వెనుక నిలబడి సహకరించిన కుటుంబ సభ్యులు, ముఖ్యంగా ఆయన సతీమణి పాత్ర ఎంతో కీలకం. రాబోయే జీవితాన్ని కుటుంబంతో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నాను” అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏ.ఓ. సిహెచ్. తిలక్ బాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బి.రామకృష్ణరావు, వెల్ఫేర్ ఆర్.ఐ., ఏఆర్ఎస్ఐ ఆదినారాయణ, మినిస్ట్రియల్ సిబ్బంది దేవరాజు, అప్పలరాజు తదితర అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వెంకటనారాయణతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన సేవలను కొనియాడారు.
ఈ వీడ్కోలు కార్యక్రమం పోలీసు శాఖలోని మానవీయ విలువలకు, సహోద్యోగుల మధ్య ఉన్న అనుబంధానికి నిదర్శనంగా నిలిచింది.

## గణపతి నగర్‌లో ముందస్తు పెన్షన్ పంపిణీ

- 89వ వార్డు పరిధిలో ముందస్తు పెన్షన్ పంపిణీ కార్యక్రమం




**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 31** : జీవీఎంసీ 89 వ వార్డు, ముందస్తు పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ స్వయంగా ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సమయానికి అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, విధవలు వంటి వర్గాలకు పెన్షన్లు ఎంతో ఉపశమనాన్ని ఇస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో కూడా వార్డు అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బొడ్డేటి విజయకుమార్ పాల్గొని మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి ముందస్తుగా పెన్షన్ పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. క్లస్టర్ ఇన్‌చార్జి దాడి సురేష్, మేడిశెట్టి శ్రీకాంత్, ఆడారి అన్నపూర్ణ, కిమిడి చరణ్, బేరా డేవిడ్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించారు. అలాగే సచివాలయ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం సజావుగా నిర్వహించబడింది. లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముందస్తుగా పెన్షన్ అందడం వల్ల ఎంతో సౌకర్యంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువవుతున్న పాలనకు నిదర్శనంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తుగడలు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ట్రాఫిక్ చలాన్ల పేరుతో మోసాలు పెరుగుతున్నాయి

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 31** : సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు కూడా అదే స్థాయిలో కొత్త కొత్త మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరించారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో ట్రాఫిక్ చలాన్ల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పలు రకాల సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.
ఇటీవల వాహనదారులకు “మీ వాహనంపై పెండింగ్ ట్రాఫిక్ చలాన్ ఉంది, వెంటనే ఈ లింక్ ద్వారా చెల్లించకపోతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతుంది” అంటూ నకిలీ మెసేజ్‌లు పంపిస్తూ మోసం చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అయితే అధికారిక ట్రాఫిక్ చలాన్ సమాచారం ఎప్పుడూ .ప్రశీజ.అఅ డొమైన్ ఉన్న వెబ్‌సైట్ల ద్వారానే వస్తుందని, అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయడం ద్వారా డబ్బులు చెల్లించకూడదని సూచించారు.
ప్రజలు అధికారిక ‘ఏపీ ఈ–చలాన్’ వెబ్‌సైట్, ప్రభుత్వ వాట్సాప్ నెంబర్ 95523 00009, లేదా ఫోన్‌పే, పేటీఎం వంటి నమ్మకమైన యాప్‌ల ద్వారానే చలాన్ వివరాలను తనిఖీ చేయాలని పేర్కొన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం ఇటీవలి కాలంలో ‘డిజిటల్ అరెస్ట్’ పేరిట జరుగుతున్న మోసాలపై కూడా ఎస్పీ అప్రమత్తం చేశారు. తాము సీబీఐ లేదా పోలీస్ అధికారులు అని చెప్పుకుంటూ వీడియో కాల్ చేసి, డ్రగ్స్ లేదా మనీ లాండరింగ్ కేసుల్లో ఇరుక్కున్నారని భయపెట్టి గంటల తరబడి వీడియో కాల్‌లో ఉంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఎటువంటి ప్రభుత్వ సంస్థ కూడా వీడియో కాల్ ద్వారా అరెస్టు చేయదని ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు.
స్క్రీన్ షేరింగ్ యాప్‌ల మోసం..
కస్టమర్ కేర్ పేరుతో ఫోన్ చేసి ఎనీ డెస్క్ టీంవ్యూయర్ వంటి స్క్రీన్ షేరింగ్ యాప్‌లను ఇన్‌స్టాల్ చేయమని కోరుతూ, ఫోన్‌పై పూర్తి నియంత్రణ సాధించి ఖాతాల్లోని డబ్బును దోచుకుంటున్నట్లు వెల్లడించారు. ఇలాంటి యాప్‌లను ఎవరి సూచన మేరకు అయినా ఇన్‌స్టాల్ చేయకూడదని హెచ్చరించారు. పార్ట్‌టైమ్ జాబ్, రివ్యూ స్కామ్స్
యూట్యూబ్ వీడియోలకు లైక్ చేయడం, గూగుల్ మ్యాప్స్‌లో రివ్యూలు ఇవ్వడం ద్వారా డబ్బులు వస్తాయని ఆశ చూపి, ఆపై ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో భారీ మొత్తాలు కాజేస్తున్నారని తెలిపారు. తేలికగా డబ్బులు వస్తాయనే ప్రకటనలను నమ్మవద్దని సూచించారు.
ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..
బ్యాంకు లేదా ప్రభుత్వ అధికారులు ఎవరూ కూడా ఓటీపీలు అడగరని, ఆధార్, పాన్ కార్డ్ వంటి వ్యక్తిగత వివరాలను గుర్తుతెలియని వ్యక్తులకు పంపకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే ఫిర్యాదు
సైబర్ మోసానికి గురైన వెంటనే మొదటి రెండు గంటలు అత్యంత కీలకమని (గోల్డెన్ అవర్) పేర్కొన్న ఎస్పీ, వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా ఁఁఁ.ఛఎవతీఛతీఅఎవ.ప్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.
సైబర్ నేరాలపై అవగాహన, అప్రమత్తతతోనే మోసాలకు చెక్ పెట్టవచ్చని జిల్లా పోలీసు శాఖ స్పష్టం చేసింది.

## విశాఖలో ఘనంగా 2వ కుడో ఏపీ రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్ కప్ ప్రారంభం





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 31** : కుడో క్రీడలకు రాష్ట్రంలో పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగా 2వ కుడో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్ కప్ 2026--27 పోటీలు విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు గోపాలపట్నంలోని డీఎస్ఎ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించనున్నారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను విశాఖపట్నం వెస్ట్ ఎమ్మెల్యే పి జి వి ఆర్ నాయుడు (గణబాబు) ముఖ్య అతిథిగా హాజరై అధికారికంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,
“క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక చురుకుదనాన్ని, జ్ఞాపకశక్తిని పెంపొందిస్తాయి. కుడో వంటి యుద్ధక్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. కుడో క్రీడ ప్రస్తుతం వేగంగా ప్రాచుర్యం పొందుతోంది” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ద్వారా నియమితులైన అబ్జర్వర్‌గా విశాఖపట్నం డిఎస్డివో జునీ గల్లియోట్ పాల్గొన్నారు. అలాగే స్థానిక కార్పొరేటర్ కూడా ఈ కార్యక్రమానికి హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు.
అదేవిధంగా డిఎస్డివో జానీ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా కుడో గేమ్ యొక్క నియమాలు, ఉపయోగాలు, భవిష్యత్ అవకాశాల గురించి తెలియజేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరూ పతకాలు గెలిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని శుభాకాంక్షలు తెలిపారు.
ఈ పోటీల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ కుడో అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తోంది.
ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆలూరి శశిధర్, వైస్ ప్రెసిడెంట్లు అడే. కిరణ్ కిషోర్, పీ. రమణ, జనరల్ సెక్రటరీ రవిబాబు,
డైరెక్టర్ ఽ ట్రెజరర్ ఎ. అనురాధ, క్రీడా కార్యక్రమానికి హాజరై పోటీల విజయవంతమైన నిర్వహణకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనడంతో, విశాఖపట్నం కుడో క్రీడలకు కేంద్రబిందువుగా మారింది. ఈ ఛాంపియన్‌షిప్ ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని ప్రతినిధ్యం వహించే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

## విద్యారంగంలో స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ కు మరో నేషనల్ అవార్డ్

- మల్ల దంపతుల కృషిని కొనియాడిన పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ర కటారియా
- స్కూల్ లీడర్స్ సమ్మిట్--2026 చండీగఢ్ వేదిక పై విశాఖ ఘనత




**గాజువాక: పెన్ పవర్, జనవరి 31**
జాతీయ స్థాయిలో విశాఖపట్నం కీర్తి మరోసారి మెరిసింది. విశాఖ కు చెందిన మల్ల బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్ రీసెర్చ్ కు చెందిన
స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ సంస్థ వినూత్న పద్ధతిలో విద్యా బోధన చేస్తున్నందుకు ఈ జాతీయ అవార్డు లభించింది.ప్రతిష్టాత్మక అవార్డు చండీగఢ్‌లోని హోటల్ పార్క్ ప్లాజాలో
నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్ టైమ్స్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన స్కూల్ లీడర్స్ సమ్మిట్--2026లో భాగంగా ఈ అవార్డును ప్రధానం చేసారు.
పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ర కటారియా ముఖ్య అతిథి పాల్గొని భారత విద్యావ్యవస్థ అభివృద్ధి, భవిష్యత్ నాయకుల రూపకల్పనలో స్కూల్ అఫ్ వండర్ కిడ్స్ వ్యవస్థాపకులు మల్ల రాము నాయుడు ,ఆయన సతీమణి వాణిశ్రీ చేస్తున్న కృషిని కొనియాడారు.తమ వినూత్నమైన, బాలకేంద్రిత బోధన పై ఆశ్చర్యం వ్యక్తం చేసి అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వాయిస్ ఆఫ్ స్కూల్స్ -- ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ ఎకోసిస్టమ్ నిర్మాణం” అనే ప్రత్యేక పత్రికను గవర్నర్ ఆవిష్కరించారు. ఈ పత్రికలో స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ లో అమలవుతున్న వినూత్న బోధనా విధానంపై విశేష కథనం ప్రచురించబడింది.అలాగే ఈ జాతీయ గుర్తింపు “స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ తల్లిదండ్రులకు కు గర్వకారణమని, విద్యలో మార్పును తీసుకురావాలనే తమ సంకల్పానికి మరింత బలాన్ని అందించిందని మల్ల రామునాయుడు పేర్కొన్నారు.ఈ సదస్సులో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది పాఠశాల నాయకులు విద్యావేత్తలు,తమ అనుభవాలను పంచుకున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com